

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 7, ఆగస్టు, 2025

# స్థానికంగా ఉండని "సార్లు"

- పట్టణాల నుండి విధులకు.....
- తప్పుడు పత్రాలతో అలవెన్సుల స్వాహా
- ఏళ్ల తరబడి జరుగుతున్న తంతు
- ఉత్తీర్ణతపై ప్రభావం




## ఇలా వచ్చి.....అలా వెళ్తున్నారు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కొందరు అధ్యాపకులు ఇలా వచ్చి అలా వెళుతున్నారు.సుదూర ప్రాంతాల నుండి రాకపోకలు సాగించే సదరు అధ్యాపకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికంగా ఉండి సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం పట్టణాల నుండి వచ్చిపోతున్నారు...ఉదయం 9 గంటలకే కళాశాలకు చేరుకోవాల్సిన వారు 11....12 గంటలకు వస్తూ తిరిగి మధ్యాహ్నం 3 గంటలకే వెళ్ళిపోతున్నట్లు తెలుస్తోంది.

అడిగేవారు లేకపోవడం ఉన్నత అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడంతో వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అసలు కళాశాలలో పనిచేసే అధ్యాపకులు ఎంతమంది ఎవరు ఎప్పుడు వస్తున్నారు? ఎవరు ఎప్పుడు వెళుతున్నారు ఇలా అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కళాశాలలో మొత్తం 20 మందికి పైగా అధ్యాపకులు ఉండగా అందులో ఏడుగురు అధ్యాపకులు దూర ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తున్నారని సమాచారం. కళాశాలలో ప్రార్థన జరిగే సమయం ఉదయం 9 గంటలకు అతి కొద్దిమంది అధ్యాపకులు సిబ్బంది తప్ప మిగిలిన వారెవరు రారని తెలుస్తోంది. దూర ప్రాంతాల నుండి వచ్చే సార్లు, మేడమ్ లు మాత్రం తాపీగా 11 గంటలకు వచ్చి మూడు గంటలకు హడావిడిగా వెళ్ళిపోతారని సమాచారం.

2లో



### నైపుణ్యం ఉన్న యువతకు ఏ.టి.సి. కోర్సులతో

# ఉపాధి భరోసా

- ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు
- నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షణ
- టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, ఆగస్టు -06 : యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

2లో



## సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య మృతి

### నివాళులర్పించిన అఖిలపక్ష నాయకులు.

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీవై చైర్మన్ బుధవారం సూర్యాపేట సమీపంలో వాహన ప్రమాదంలో మరణించారు. ఆయన పార్థివ దేహాన్ని సూర్యాపేట నుండి తన స్వగృహం రామంజవరం తీసుకుని వెళుతుండగా జిల్లా సెక్రెటరీ షబ్బీర్ పాషా మాట్లాడి తమ కుటుంబాల నాయకుడు కడసారి వీడ్కోలు పలకటానికి కార్యకర్తలు నాయకులు ఆయన పట్ల ఉన్న గౌరవం అభిమానంతో మొండికుంటలో సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా కార్యవర్గ సభ్యులు కంపటం వెంకటేశ్వరరావు, అఖిలపక్ష నాయకులు, ఏఐ టియుసి నాయకులు, మహిళలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

2వ పేజీలో...



## మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) :** మండలపరిధిలోని మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను, ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు.

2లో




సూర్య
www.suryaa.com
గురువారం 7, ఆగస్టు, 2025

# స్థానికంగా ఉండని "సార్లు"

మొదటి పేజీ తరువాయి

ఏళ్ల తరబడి జరుగుతున్న ఈ విషయం పై అధికారులకు కూడా తెలిసుననే ఆరోపణలున్నాయి. వారు కూడా ఆమ్యామ్యాలు తీసుకొని చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### తప్పుడు పత్రాలతో అలవెన్సులు స్వాహా?

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తాను కార్యస్థానంలోనే ఉంటున్నట్టు గ్రామ పంచాయతీ వారు ధృవీకరించి ఇచ్చిన ధృవీకరణ పత్రాన్ని (సూటబులిటీ) సమర్పిస్తేనే వారు ప్రభుత్వం నుండి ఇంటి అద్దె, ఏజెన్సీ అలవెన్సులు పొందుతారు.కాగా చర్ల ప్రభుత్వ కళాశాలలో పని చేస్తున్న ఏడుగురు అధ్యాపకులు చర్ల మండలంలో ఉండకుండా పట్టణాల నుండి రాకపోకలు సాగిస్తున్నారని తెలుస్తోంది.వీరితోపాటు బోధనేతర సిబ్బంది ఒకరు కూడా పట్టణం నుండే వస్తున్నట్టు సమాచారం.స్థానికంగా ఉండకుండా ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు సాగిస్తూ చర్ల మండలంలోనే అద్దెకు ఉంటున్నామని తప్పుడు ధృవీకరణలతో ప్రభుత్వాన్ని మోసం చేస్తూ బేసిక్ పే లో 11 శాతం ఇంటి అద్దె అలవెన్సుతో పాటు ఏజెన్సీ, ఏ హెచ్ ఆర్ ఏ అలవెన్సులు తీసుకుంటున్నారని తెలుస్తోంది. చదువుతోపాటు విద్యార్థులకు నీతి, నియమాలు బోధించవలసిన అధ్యాపకులే స్థానికంగా ఉంటున్నామని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేయడం ఎంతవరకు సబబని, ఇలా వచ్చి అలా వెళ్ళిపోయే అధ్యాపకులు తమ పిల్లలకు ఏం చదువు చెబుతారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అధ్యాపకులే సమయపాలన సరిగా చేయకపోతే విద్యార్థులకు క్రమశిక్షణ ఎలా అలవడుతుందని మండిపడుతున్నారు.

### ఉత్తీర్ణతపై ప్రభావం!

అధ్యాపకులు స్థానికంగా ఉంకపోవడం వార్షిక ఫలితాలపై ప్రభావం చూపిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఫలితాల్లో స్థానికంగా ఉండని ఆ ఏడుగురు అధ్యాపకులు బోధించిన సబ్జెక్టులలోనే విద్యార్థులు ఫెయిల్ అయ్యారని వినికిడి. మొక్కుబడిగా విధులకు వచ్చి పోయేవారు పిల్లలకు శ్రద్ధగా పాఠాలు ఏం చెబుతారని, తమ జీతం అలవెన్సులు, తమకు వస్తే చాలు విద్యార్థులు ఫెయిల్ అయితే మాకేంటి పాస్ అయితే మాకేంటి అనే విధంగా కొందరు అధ్యాపకుల తీరు ఉన్నదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఇంటర్మీడియట్ విద్యా సంస్థల అధికారి స్పందించాలి

చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న వ్యవహారంపై ఇంటర్మీడియట్ విద్యాసంస్థల జిల్లా అధికారి దృష్టి సారించి స్థానికంగా ఉండకుండా తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి అలవెన్సులు స్వాహా చేస్తున్న అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, దొడ్డి దారిలో ఇప్పటివరకు వారు పొందిన అలవెన్సుల మొత్తాన్ని రికవరీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. స్థానికంగా ఉండనిదెవరు? చర్ల కళాశాలలో ఏం జరుగుతుంది.. రేపటి సూర్య దినపత్రికలో.....

# నైపుణ్యం ఉన్న యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్టు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అశ్వరావుపేట చేరుకున్న యువతి సైకిల్ యాత్ర

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)** - తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లాకు చెందిన వెన్నెల అనే యువతి సైకిల్ యాత్ర అశ్వరావుపేట చేరుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర చేపట్టినట్లు గత 55 రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ మొత్తం చుట్టుముట్టి తెలంగాణ బోర్డర్ అశ్వరావుపేటలోకి ప్రవేశించినట్లు ఆమె



తెలియజేసింది అదేవిధంగా ఆడవారిలో ధైర్యాన్ని నింపటానికి వారి ప్రతిభ చాటి చెప్పే విధంగా మీ యాత్ర చేపట్టినట్లు, ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ వినియోగించాలని ప్రమాదాల బారిన పడకుండా సంరక్షించుకోవాలని, ముఖ్యంగా స్త్రీ అన్ని రంగాలలో ముందుండాలని ఈ యాత్ర చేపట్టినట్టు తెలియజేసింది.

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..





మొదటి పేజీ తరువాయి

అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు.మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు,ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య మృతి

మొదటి పేజీ తరువాయి

మొండికుంట రాజీవ్ గాంధీ సెంటర్ నుండి భద్రాచలం వెళ్లే ప్రధాని కూడలి వరకు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో ఆయన సుపరిచితుడు, ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని, పార్టీ నాయకత్వంలో భూ పోరాటంలో ఆయన బడుగు బలహీన వర్గాలకుపీడిత ప్రజల పక్షాన పోరాటం చేసి భూములను పంపిణీ చేశారు. అలాంటి నాయకున్ని కోల్పోవడం పార్టీకి ప్రజలకు తీరని లోటుని వారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన అడుగుజాడల్లో ప్రతి కార్యకర్త పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ సెక్రెటరీ షాబీర్ భాష, రావులపల్లి రాంప్రసాద్, బిజెపి జిల్లా నాయకులు, తెల్లం బాలరాజు, ముసుకు శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడి కోడి అమరేందర్, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, దైద నారాయణరెడ్డి, రేషన్ డీలర్ నాయకులు కొడాలి వెంకటేశ్వర్లు,ఈదర సత్యనారాయణ ,సూది రెడ్డి గోపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ బత్తుల ఉపేందర్, తూము పెద్ద రాఘవులు, సింగం శ్రీధర్, సిపిఎం నాయకులు స్వర్గం బాల నరసయ్య, దండి రాములు,ఏఐటియుసి మహిళ నాయకురాలు రెడ్డి అరుణ, వాకిట శైలజ సిపి పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ...

**కొత్తగూడెం అర్ సి, సూర్య ( మేజర్ న్యూస్ )** - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం పట్టణం లోని టూ ఇంక్లైన్ ఏరియా నివాసి అయిన కోలపురి తులసి రామ్ రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి వయసు (62 )మంగళవారం ఉదయం చాతి నొప్పి అంటూ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. స్థానిక వైద్యశాలలో డాక్టర్ సలహా మేరకు ఖమ్మం లిస్టింగ్స్ సూచించారు మార్గం మధ్యలో హార్ట్ స్ట్రోక్ తో కన్నుమూశారు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమార్తె కొలపురి ప్రవళిక తండ్రి రుణం తీర్చుకోవడానికి సమాజంలో కొడుకే



తండ్రికి కొరివి పెట్టాలనే నానుడిని తుడిచిపెట్టి తన తన తండ్రి మరణించిన తర్వాత తలకొరివి పెట్టడానికి సిద్ధపడింది. ఆడపిల్ల అయినా మగ పిల్లవాడు అయినా ఇరువురు ఒక్కటే అనే ధైర్యాన్ని చాటింది తన కుమార్తె. మగవారికి ఏమాత్రం తీసిపోకుండా తలకొరివి పెట్టి నిరూపించిన తన బిడ్డను పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. తన ధైర్యానికి మెచ్చుకొని పలువురు చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# వీధి పంపులు మరమ్మత్తులు చేసి మంచినీరు అందించాలి



**సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలి : సిపిఎం డిమాండ్**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదర్శనగర్ కాలనీలో మంచినీటి వీధి పంపులను మరమ్మత్తులు చేసి నీరు అందించాలని, సిసి రోడ్లు,డ్రైన్లు నిర్మించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ లు డిమాండ్ చేశారు. పార్టీ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కాలనీలో సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే సందర్భంగా కాలనీ ప్రజలు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఆదర్శనగర్ కాలనీలో సిసి రోడ్లు,డ్రైన్లు కోసం అనేకసార్లు కొలతల కొలుచుకొని వెళ్లిన అధికారులు నేటికి నిర్మాణం మాత్రం చేపట్టలేదని కాలనీవాసులు వాపోయారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగలు మాట్లాడుతూ ఆదర్శనగర్ కాలనీలో పనిచేయని మంచినీటి పంపులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీళ్లు అందించాలని, చెడిపోయిన మంచినీటి చేతి పంపు రిపేరు చేయాలని, డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ నిధుల ద్వారా సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు. నాగమణి. కాటం ముత్తేశ్వరి. భోగ్గి భద్రమ్మ. దాబా. సత్యం మాదిలా సత్యం భట్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ 91వ జయంతి వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలోని 6వ బెటాలియన్ చాతకొండలో బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ జయశంకర్ తన రచనల ద్వారా, ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.అందుకే జయశంకర్ ని తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంత కర్త గా పిలుస్తారని తెలియచేశారు.ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు,ఆర్‌ఐలు, ఆర్.ఎస్.ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయోధ్య మృతి ప్రజాఉద్యమాలకు తీరని లోటు







**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర, జిల్లా నేతలు**

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి.అయోధ్య బుధవారం తెల్లవారుజామున సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాదులో వైద్యం చేయించుకొని గురువారం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళుతుండగా ప్రమాదానికి గురై అయన మృతిచెందారు, డ్రైవర్ రమేషుకు తీవ్రగాయాలయ్యాయి. సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయం 'శేషగిరిభవన్'కు పార్టీ శ్రేణుల సందర్శనార్థం తరలించారు. సిపిఐ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయపక్షాల నాయకులు అయోధ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కమ్యూనిస్టు నేతగా ప్రేత్యేక స్తానం సంపాదించుకున్నాడని, జిల్లా రాజకీయాలను శాశించే స్థాయికి కమ్యూనిస్టు పార్టీని తీసుకెళ్లాడన్నారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీని నిలిబెట్టి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్గా, ప్రజాప్రతినిధిగా పనిచేసి ప్రజలకు యెనలేని సేవలందించారన్నారు. ప్రజా పోరాటాలకు, భూపోరాటాలకు అయోధ్య నాయకత్వం వహించారన్నారు. భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందని, అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం పట్టణ పురవీధులమీదుగా భారీ ఊరేగింపుతో విడ్కోలు పలికారు. నివాళిలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, యు.రాహుల్, ఎస్కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వరరావు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, పద్మ, ధనలక్ష్మి, దార శ్రీను, అబిద్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. జల్లిపల్లి కిషోర్






**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు. సందర్భంగా రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జల్లిపల్లి కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా అధికారం చేపట్టిన రెండు సంవత్సరాలు గడవక ముందే ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నిటిని అమలు చేసుకుంటూ మాట ఇస్తే మడమే తిప్పని ప్రభుత్వంగా పరిధిలో వారి హర్షద్వనాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ దిశలోనే రానున్న మూడు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో జిల్లా మంత్రులు, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్మూర్తి, కాంగ్రెస్ నాయకులు జల్లిపల్లి పుల్లయ్య, గ్రామ కిసాన్ అధ్యక్షులు యామర్తి సత్యనారాయణ, జల్లిపల్లి నాగేశ్వరరావు, కోలా వెంకటేశ్వరరావు, జల్లిపల్లి సురేష్,నెల్లూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమశిఖరం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్



**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి కార్యక్రమాన్ని ఇల్లందు డిగ్రీ కళాశాలలో చరిత్రశాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చిన్నప్పయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసే ఘననివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ రాజ్యం ఏర్పాటు అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విలీన ప్రక్రియలోనే తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని, విద్యార్థి దశనుండే తెలంగాణప్రాంతం వెనుకబాటుతనానికి కారణమవుతున్న పాలకులను నిలదీస్తూ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను ఖండాంతరాలకు నినదించి తెలంగాణ రాష్ట్రమే తన ఆశశ్వాసగా జీవించిన జయశంకర్ సార్ జీవితం ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. వారి జీవితాన్ని తెలంగాణ రాష్ట్రసాధనకే అంకితం చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర భావజాలాన్ని ప్రజల మనసుల్లో చొప్పించిన చైతన్య దీప్తి, ఉద్యమ శిఖరం ఆచార్య జయశంకర్ అని వారి సేవ, త్యాగనిరతిని, అకుంఠిత దీక్షను, తెలంగాణ పట్ల ఉన్న ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డాక్టర్ శేఖర్, వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్రావు, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నాగేశ్వర్రావు , డాక్టర్ రాకేష్, శ్రీరామ, డాక్టర్ వెంకటేశ్వర్రావు, రాజు, సరిత, సురేంద్రకుమార్, యువకుమార్, సుజాత, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సీతారాములకు ఘనంగా సహస్ర కలశాభిషేకం



**భద్రాచలం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో నేటి నుండి పవిత్ర ఉత్సవాలు ప్రారంభించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున 4 గంటలకే ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజ అర్చన బాల భోగం నివేదన గావించారు. అనంతరం స్వామివారిని మంగళ వాయిద్యాలతో బేడ మండపంలోకి తీసుకుని వచ్చి సహస్ర కలశాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు పట్టు పవిత్రలతో ఆలయమంతటా అలంకరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించిన బిజెపి నాయకులు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహాసంపర్క్ అభియాన్, భారత ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భద్రాచలం పట్టణ రెవెన్యూ కాలనీ. అశోక్ నగర్ కాలనీ,యూ బి రోడ్డు,. మసీదు రోడ్డులో ప్రచారం నిర్వహించారు. నిరుపేదలకు, చేతి పని, ప్రధానమంత్రి సురక్ష బీమా,ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జీవనజ్యోతి, పథకాలను 50 కుటుంబాల వారికి వివరించి వారిచే కట్టించడం జరిగినది. సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటాను. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర పథకాల పై అవగాహన లేని అటువంటి వారు తెలుసుకొని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బోడా సత్యనారాయణ, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, మంటల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ములిసెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం సాయి లక్ష్మణ్, మండల కోశాధికారి వనమా ఎంకన్న, ఓ సాయి, హిజ్జాడ గిరీష్, మండల మహిళా మోర్చా నాయకులు నాగ రామా దేవి, ఎం సుధారాణి, పట్నాల రవికుమారి, చిట్టమ్మ, నారాయణమ్మ, యువ మోర్చా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం 7, ఆగస్టు, 2025

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ జయశంకర్ సర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత, తన జీవితాన్ని స్వరాష్ట్ర సాధనకోసం అర్పించిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్లో జయశంకర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా హైదరాబాదులోని తెలంగాణ భవన్లో నిర్వహించిన వేడుకల్లో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హరిప్రియతో పాటు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర నాయకురాలు తుల ఉమా, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ 91 వ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బి నాగరాజు మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన తొలి ఉద్యమకారులు , తన తుది శ్వాస వరకు అహర్నిశలు తెలంగాణ కొరకై తపించిన మహానుభావులు జయశంకర్ ని ఆయన జీవితం ఎంతో ఆదర్శప్రాయమని కొనియాడారు.

# మట్టి ట్రాక్టర్లు పట్టివేత



**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వరావుపేట పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండాప్రభుత్వ భూమిలో మట్టి తోలకాలు నిర్వహిస్తున్న ఐదు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నట్లు తహసిల్దార్ రామకృష్ణ తెలియజేశారు. పెరైగూడెం గ్రామ శివారులో ఐదు ట్రాక్టర్లు అక్రమంగా మట్టి తరలిస్తుండగా సమాచారం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్లను స్థానిక తహసీల్దార్ ఆఫీస్ కు తరలించినట్లు తెలిపారు.

## ఐటిడిఏ పిఓ ను మర్యాదపూర్వకంగా కలసిన సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్ట



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం సబ్ కలెక్టర్ హెూదాలో నూతన బాధ్యతలు చేపట్టిన మ్రీణాల్ శ్రేష్ట ,భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను ఐటిడిఏ కార్యాలయంలోని పిఓ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో పిఓ రాహుల్‌ను కలసి భద్రాచలం నూతన సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్ట ఏజెన్సీ గిరిజన గ్రామాలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరును రాహుల్ ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులు భూ సమస్యలు వారి పంట పొలాలకు రెవెన్యూ సమస్యలు, కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కరించి గిరిజనులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని ఐటిడిఏ పిఓ సబ్ కలెక్టర్ ను కోరారు.

# నిరంతర పోరాట యోధుడు అయోధ్య

### మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య...



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిపిఐ పార్టీ నేత బొల్లోజు అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యఅన్నారు. పినపాక నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అయోధ్య అందించిన సేవలు చిరస్మరణీయమని శాశ్వతంగా నిలిచిపోతాయి. ప్రజా హక్కుల పరిరక్షణ కోసం నలభై ఏళ్లుగా నిరంతరంగా పోరాడిన ఒక నిజమైన ఓ కమ్యూనిస్టు యోధుడని ఇటువంటి ప్రజానాయకుడిని మనం కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. ఈ దుర్ఘటనతో సిపిఐ పార్టీకి తీరని లోటు ఏర్పడిందని అయోధ్య ఇక మన మధ్య లేరనే విషయాన్ని నేను స్వీకరించలేకపోతున్నాను తనలో బాధను ఆయన వ్యక్తపరిచారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా తట్టుకుని ముందుకు సాగే శక్తి భగవంతుడు ప్రసాదించాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని అటవీ శాఖ అటవీ కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తెలియజేశారు.

# తెలంగాణ సాధనలో ఆచార్య జయశంకర్ దిక్సూచి

**పట్టుదల ధైర్యం తో ముందుకు అడుగు వేస్తే ఎంత కష్టం అయినా విజయం సొంతం ....**

**తెలంగాణలో యువతకు సబ్బండ వర్గాల ప్రజలకు స్ఫూర్తినిచ్చిన జయశంకర్...**

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి,రాహుల్**





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, ఏదైనా కార్యం సాధించాలంటే కృషి పట్టుదల, ధైర్యంతో ముందడుగు వేస్తే ఎంత కష్టమైన విజయం సొంతం అవుతుందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లక్ష్యంగా ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ 91 వ,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనముగా నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో పిఓ రాహుల్ ప్రసంగించారు.. 1934 ఆగస్టు 6న,హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది,1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్య%శీ% నింపి 29వ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు దిక్సూచి ఆచార్య జయశంకర్ అని ఐ టి డి ఏ పిఓ బి, రాహుల్ కొనియాడారు. ఆచార్య జయశంకర్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ లో ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లా, హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ఆచార్య జయశంకర్ ను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా కృషి చేయాలని సూచించారు.. ప్రతి ఉద్యోగికి జస్ట్ ఆశ్చర్య జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని, గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ ,ఏ సి ఎం ఓ రమేష్ , ఏడి అగ్రికల్చర్/ఎస్ ఓ భాస్కరన్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు,జేడీఎం హరికృష్ణ,వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బీసీ గర్జనలో రిజర్వేషన్ కోసం గర్జించిన కాంగ్రెస్ నాయకుడు ఎర్ర గొర్ల రాధాకృష్ణ..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఈనెల 5వ తేదీ నుండి ఏడో తేదీ వరకు ఢిల్లీలో బీసీగర్జన కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ బీసీ సంఘ ల బాధ్యులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ (రాదయ్య ) పాల్గొని బీసీ సంఘాల హక్కుల కోసం సంఘ నేతలతో, కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై గర్జించే దిశలో బీసీ గర్జనలో రాదయ్య పాల్గొని బీసీల రిజర్వేషన్‌ను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గర్జనలో ఆయనతో కలిసి జోన బోయిన శ్రీనివాసరావు,రాజులపాటి కిరణ్,రాయలనరేష్ పాల్గొన్నారు.

## శ్రీరామచంద్ర డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని శ్రీరామచంద్ర డిగ్రీ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జయశంకర్ సారు 1952 ముల్కి నాన్ ముల్కి, సాంబార్ ఇడ్లీ గో బ్యాక్ ఉద్యమంలో అలాగే 1969 తొలి దశ ఉద్యమం, 2001న జరిగినటువంటి మలిదశ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధన కోసం నిర్విరామంగా పోరాటం చేసిన తెలంగాణ మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమ నిర్వాహకుడు చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ జి మధు మాట్లాడుతూ తెలంగాణ లోని అన్ని వర్గాల వారిని ఏకం చేసి తెలంగాణ కోసం జీవితాన్ని దాడ పోసిన మహానుభావుడు జయశంకర్ అని, కాళోజీ నారాయణరావు కవి చెప్పినట్లు పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్నట్టు ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని మొత్తాన్ని తెలంగాణ కోసంఅంకితం చేసిన ధీరుడన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివజ్యోతి,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణ హితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది.గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూ ట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అంది స్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి, బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయో గించాలని కోరారు.ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతు ందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలు గుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్



శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు.

ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకో వాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించా లని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**సూర్య ప్రతినిధి ఖమ్మం**
సైబర్ జాగృక్త దివస్ లో భాగంగా బుధవారం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ ,ఖమ్మం సైబర్ నేరాలపై , అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా 1.వ్యాపార పెట్టుపడి మోసాలు , 2) క్రెడిట్ కార్డ్ అనధికార లావాదేవిల మోసం , 3) వాణిజ్య ప్రకటనలు-డెలివరీ చేయని వస్తువుల /సేవల మోసం 4)లోన్ ప్రాడ్ 5)డిజిటల్ అరెస్టు వంటి నకిలీ మొబైలు అప్లికేషన్, వాట్సాప్ టెలిగ్రామ్ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పంపి ఈ పథకం ద్వారా లాభం పొందుతారని ప్రలోభపెడతారు. ఒకసారి అప్లికేషన్ ఇనస్టాల్ చేసిన తరువాత వినియోగదారుడి ఫోన్ లో గల ఓటిపిలు, బ్యాంక్ వివరాలు, చోరీ చేస్తున్నది. రాజస్థాన్ , బీహార్ వంటి రాష్ట్రాలలో పలు కేసులు నమోదు అయ్యాయి. వాట్సాప్ లోలో అనుమానాస్పద లింకులు క్లిక్ చెయ్యరాదు. ఓటపి లు ,బ్యాంక్ వివరాలు షేర్ చేయకండి. సైబర్ నేరస్తులు పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో మైకో



ఫ్లిప్ కార్ట్ అమెజాన్ పేర్ల ను వాడుతూ, ద్వారా,తక్కువ సమయం లో, డబ్బు సంపాదించవచ్చని, నమ్మకం కలిగిస్తారు? అనధికార లింకులు , గ్రూప్ లు , ఏపీకేల పై నమ్మకం పెట్టుకోవద్దు. అని కాలేజీ లో కొన్ని పోగ్రామ్స్ ను ఖమ్మం సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి. ఫణిందర్, నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసినారు .ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ డిఎస్పి సి హెచ్.ఆర్.వి. ఫణిందర్, ఎస్ ఐ రంజిత్ కుమార్,ఎస్. ఐ. విజయ్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస రావు కే.నాగేంద్రమ్మ,పి.సుప్రియా, వి. విజయ లక్ష్మి,జి.శ్రీలత, డి.కృష్ణ ప్రసాద్ , వైవికృష్ణ రావు,కిషన్ రావు, పి. శ్రీనివాస రావు,నాగేశ్వర రావు ,తెలంగాణ కాలేజీ ఆఫ్ ఖమ్మం ప్రిన్స్ పాల్. అఖిల , కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన ఏన్కూరులో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. మణుగూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు, ఖమ్మం నుంచి కొత్తగూడెం వెళు న్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన





రవితేజ (25), అఖిల్ (20) గాయపడ్డారు. అఖిల్ రెడ్డి తలకు బలమైన గాయాలు కాగా, రవితేజ కాలు విరిగింది. స్థానికుల సమాచారం మేరకు, వెంటనే 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు.ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పేరల్లి ప్రవీణ్, పగడాల విజయ్ అలియాస్ చంటిపై పీడి యాక్ట్ కొనసాగింపు: ఖమ్మం టౌన్ ఏసీపీ



ఖమ్మం (సూర్య బ్యూరో):
చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి పై ప్రివెంటివ్ డిటెక్షన్ ( పి. డి యాక్ట్ ) ను కొనసాగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఖమ్మం టౌన్ ఏసీపీ. రమణమూర్తి తెలిపారు.నిందుతులు భూకబ్జాలు చేస్తూ... బెదిరింపులు పాల్పడుతూ... డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలతో ప్రజలను భయభ్రంతులకు గరిచేస్తున్న నేపథ్యంలో శాశ్వతంగా చెక్ పెట్టడానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఈ ఏడాది మే నెల 26 న ఖమ్మం టూ టౌన్ లో పి.డి యాక్ట్ అమలు చేయగా జులై 30 పగడాల విజయ్ అలియాస్ చంటి పై ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లోపి.డి యాక్ట్ అమలు హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. కాగా పీ డీ యాక్ట్ ను అడ్వైజర్ కమిటీ పరిశీలించి ప్రభు త్వనికి సిఫార్సు చేయడంతో ప్రభుత్వం. ఆమోదిస్తూ గతంలో ఉన్న పీడీ యాక్ట్ ను 12 నెలలపాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు..నిందితుడు గతంలో ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ....సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతనిపై ఖమ్మం , నల్గొండ జిల్లాలో నమోదు అయిన సుమారు 30 కేసుల్లో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరెల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా అక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకు న్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారిందని తెలిపారు. పగడాల విజయ్ అలియాస్ చంటిచట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ అలియాస్ చంటి 35సం,, పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టప రమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిది లోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపూరం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.

## పోక్సో కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష...రూ,, 50,000/- జరిమానా

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇంటి బయట ఆడుకుంటున్న అరెళ్ల బాలికను మాయమాటలతో ఇం టికి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందుతుడికి 20 ఏళ్ల కఠిన కారా గార శిక్షతో పాటు యాభై వేల రూపాయలు జరిమానాలు విధిసూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ కె. ఉమాదేవి గారు బుధ వారం తీర్పు వెల్లడించారని వైరా సిఐ సాగర్ తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2024 ఫిబ్రవరి 2 న ఇంటి బయట అడుకుంటున్న బాలిక వద్దకు వచ్చిన వైరా మండలం, గొల్లనపాడు గ్రామానికి చెందిన నిందితుడు చెరుకూరి లాలయ్య (70సం,,) తన మాయమాటలతో ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో వైరా పోలీస్ స్టేషన్ లో POSCO యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ మహ్మద్ POSCO వాదించారు.విచారణ అధికారులు సిఐ సాగర్, సబ్ ఇన్స్పెక్టర్ రామారావు, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ చిరంజీవి, మోహన చారి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# నానో యూరియాను వాడండి అధిక దిగుబడిని పొందండి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని పోచారం గ్రామంలో నానో యూరియా పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా నానో డీఏపీ వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, ఎరువులు ద్రవ రూపంలో ఉండటం వల్ల పిచికారి చేసినప్పుడు ఆకుల పైన పడి సమర్థవంతంగా పనిచేస్తాయని, ఈ ద్రవరూప ఎరువులను పురుగుమందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల రైతుకు పిచికారిపై పెట్టే ఖర్చు,శ్రమ తగ్గుతుందని , కావున రైతులందరూ నానో యూరియాను వినియోగించాలని సూచించారు. అనంతరం అదే గ్రామంలో నాలుగు సంవత్సరాల క్రితం సాగుచేసిన పామాయిల్ పంటను సందర్శించి , రైతులకు పామ్ ఆయిల్ పంటపై అవగాహన కల్పించారు. పామాయిల్ సాగు రైతులకు ఎంతో మేలు అని, 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని, ప్రభుత్వం కూడా పామ్ ఆయిల్ సాగు చేసే రైతులకు వివిధ రకాల సబ్సిడీలను అందజేస్తుందని కావున రైతులు పామాయిల్ పంట సాగుపై ఆసక్తి చూపాలని తెలియజేశారు. తర్వాత కూసుమంచి గ్రామంలోని వెంకట్రాములు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిరవ్హించారు. అనంతరం పాలేరు జుజ్జులరావుపేట గ్రామాలలో సుమారు 40 ఎకరాలలో నానో యూరియా పిచికారి చేసిన వరి పొలాలను సందర్శించారు. అనంతరం నరసింహులగూడెం మరియు కూసుమంచి గ్రామాలలో ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ఏఈఓలు సాయిరాం ,సౌమ్య, ప్రియాంక నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో మొక్కకు సూక్ష్మ పోషకాలు

**- నానో యూరియా వాడకంతో అధిక ప్రయోజనాలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



వ్యవసాయ అధికారులు ఇఫ్కో వారి సౌజన్యంతో నానో యూరియా రైతులకు వివరించారు. వ్యవసాయంలో పంటల ఉత్పత్తి కోసం గుళికల యూరియా కు బదులు నానో యూరియాను ఒక బస్తా యూరియాకు ప్రత్యామ్నాయంగా ఒక బాటిల్ నానో యూరియాను వినియోగించుకోవచ్చు అని తెలిపారు. నానో యూరియా పోషక సామర్థ్యం 90 శాతం ఉంటుందని అదే సంప్రదాయ యూరియా పోషక సామర్థ్యం 30 శాతం మాత్రమే ఉంటుంది. నానో యూరియా వాడకం ద్వారా సూక్ష్మ పోషకాలు అయిన కాల్షియం ఐరన్ జింక్ మాంగనీస్ ను మొక్కలకు అందిస్తుంది. పెనుబల్లి మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు గణేశుని పాడు గ్రామంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. నానో యూరియా వాడకం వలన నేల, వాయు, జల కాలుష్యముల నుండి కాపాడబడుతుంది. నేల ఆమ్లజనితం కాదని వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఏఈఓ హర్ష నందిని ,సమంత , చిట్టి మాది శ్రీనివాసరావు, తదితర రైతులు పాల్గొన్నారు.

# హాస్టల్ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి

**- హాస్టల్ ని సందర్శించిన రాష్ట్ర నేత మట్ట దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల హాస్టల్ విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు నాణ్యమైన పోషక ఆహారం అందిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ అన్నారు. పెనుపల్లి మండలంలో బుధవారం కుప్పెన కుంట్ల బాలికల బీసీ హాస్టల్ ను ఆయన పరిశీలించారు. విద్యార్థునులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి హాస్టల్లో భోజన సమయంలో వంటగది తప్పనిసరిగా శుభ్రంగా శుభ్రతను పాటించాలని సూచించారు. పోషక విలువలతో కూడిన తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు వాడి బాలికలకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. విద్యకు మొదటి ప్రాధాన్యతగా హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు డైట్ చార్జీలు కాస్మెటిక్ ఛార్జీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కేసర శ్రీనివాస రెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, భాగం నీరజ, రాజబోయిన కోటేశ్వరావు, షేక్ కరిముల్లా, శీలం వెంకటేష్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ వల్ల రైతుకు మేలు.. ఏఓ బాలాజీ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

డ్రమ్ సీడర్ తో వరి విత్తనాలు విత్తడం ద్వారా కూలీల కొరత ను అధికమించ వచ్చని మండల వ్యవసాయాధికారి డి బాలాజీ రైతులకు సూచించారు.మండల రెవిన్యూ పరిధిలోని పల్లిపాడు గ్రామానికి చెందిన రైతు డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనాలు విత్తే పద్ధతిని స్థానిక రైతులతో కలిసి ఆయన బుదవారం పరిశీలించారు.

స్వయంగా తానే పొలంలోకి వెళ్లి రైతువతరం ఎత్తారు. డ్రమ్ సీడర్ ను పట్టుకొని విత్తనాలు నటించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు.ఈపద్ధతితో కూలీల ఖర్చు తగ్గుతుందని, ఒక మనిషితో తక్కువ విత్తనాలతో పని పూర్తి అవుతుందని రైతులకు వివరించారు. ఏ ఈఓ,రైతులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ పీ రమాదేవి**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



తల్లిపాలు అన్నింటికన్నా బిడ్డకు శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు పట్టించాలని, అప్పుడే శిశువు ఆరోగ్యవంతంగా పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ పంతంగి రమాదేవి అన్నారు. బుధవారం మండలంలో బోనకల్ గ్రామంలోని అంగన్వాడీ సెక్టార్ 1 లో తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పదార్థాలు బిడ్డకు తాగించరాదని, తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల రోగాలు బారిన పడకుండా కాపాడుకోవచ్చునన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు, బాలింతలకు అందుబాటులో ఉంటూ అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు మిరియాల రమాదేవి, గుత్తా నాగమణి, కాసాని శిరీష, అన్నెపోగు రత్నకుమారి, ఆయా, బాలింతలు గర్భిణీ స్త్రీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి,నీరు నమూన్నా పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



రైతు మిత్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మట్టి,నీటి నమూనాలను ఉచితగా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి యం.రాధ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రైతు మిత్ర ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా మట్టి,నీటి నమూన పరీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతులు పొలంలో నేల,నీరులో ఉండే ఉదజని..సూచిక లవణ శాతముల కొలమానం కొరకు పీహెచ్ మరియు ఈసీ మీటర్ల ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతుల ప్రయోజనాల కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రైతు మిత్ర నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు.రైతులకు విక్రయించే ప్రతీ వస్తువు కు రశీదులు అందించాలని ఆదేశించారు.రికార్డుల నిర్వహాణ ను ఐచ్చితంగా అమలు చేయాలని సూచించారు.అదే విదంగా రైతులు నానో యూరియా గురించి అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఖర్చులు తగ్గి... అధిక దిగుబడి ఆదాయం వస్తుందని అన్నారు.రైతుల ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అవినాష్, శ్రీరామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**SWARNA BHARATHI**
**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**
(Private Un-Aided Non-Minority Institution)
Approved by AICTE & Affiliated to TSBTET
H.No. 5-7-200 / 12, Pakabanda Street, Khammam-507 002
**www.sbit.ac.in; e-mail: sbitengg@gmail.com**
**SBIT**

**TGPOLYCET SPOT ADMISSIONS – 2025 I Year DIPLOMA**

Applications are invited from the eligible candidates from **05-08-2025** to **07-08-2025** for the leftover seats after TGPOLYCET-2025 counseling for the academic year **2025-26**

| Courses | DCSE | DECE |
| --- | --- | --- |

Candidates may attend for the **Spot Admission with all Original certificates at 11:00 AM on 08-08-2025** in Main Block, SBIT. Seats will be filled as per the guidelines prescribed by the Convener, TGPOLYCET-2025. The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website: **www.sbit.ac.in/ spot_admissions.**

**Date: 05-08-2025**

Dr. G. Raj Kumar, M.Tech., Ph.D.,
Principal

Sri G. Krishna, M.Sc., M.Ed.
Chairman

# బీసీ రిజర్వేషన్ బిల్లు ధర్నాలో పాల్గొన్నా ఎమ్మెల్యే రాగమయి దయానంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లు ను కేంద్రం ప్రభుత్వం ఆమోదించాలి అని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అందుకు ఢిల్లీ లో తెలంగాణ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ధర్నా లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మరియు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదించడం జరిగింది. అయినా గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ సోదరి సోదరీమణులందరూ ఉన్నతమైన స్థానాల్లో ఉండా లని ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలు చేయాలని చూసి క్యాబినెట్ ఆమోదించే గవర్నర్ దగ్గరికి పంపడం జరిగింది కానీ గవర్నర్ గారి ఆమోదం ఇంకా లభించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్ర మార్క , మహేష్ కుమార్ గౌడ్ మీనా క్షి నటరాజ్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ సభ్యులు, బీసీ సంఘాల సభ్యులు అందరూ కూడా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ధర్నా చేయటం జరుగుతుంది, ఆ తర్వాత ప్రజా ప్రతి నిధులు అందరూ కలిసి గౌరవ రాష్ట్రపతి ని కలిసిబీసీ బిల్లు ఆమోది ంచడానికి సహకరించాలని కోరడం జరుగుతుంది.

# 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవముల చైర్మన్ గా సత్యనారాయణ నియామకం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయం ఆవరణ వర్తక సంఘం ప్రాంగణంలో ఆగస్టు 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు నిర్వహించే 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవముల సన్నాహక సమావేశంలో ఉత్సవ చైర్మన్ గా వందనపు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా వందనపు సత్యనా రాయణ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను పూర్తి ఆధ్యాత్మిక కార్యక్రమంగా సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాలు మరియు వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ది 17/8/2025 ఆదివారం ఉదయం గం 11.46ని లకు భూమి పూజ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ బీసీ 42 శాతం రిజర్వేషన్ల పెంపు ఒక నాటకం

### - పాలకొల్లు శ్రీనివాస్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కాంగ్రెస్ బీసీ 42 శాతం రిజర్వేషన్ల పెంపు ఒక నాటకం అని పాలకొల్లు శ్రీనివాస్ బిజెపి మాజీ మండల అధ్యక్షులు అన్నారు . వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన పూర్తి చేసి 6 నెలలు అవుతోంది కానీ ఇప్పటికీ ఏ ఒక బీసీ కులం జనాభా వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టలేదు, అలాగే ఇప్పుడు పెంచుతామని చెబుతున్న 42 శాతం బీసీ రిజర్వేషన్లలో వర్గాలకు ఎంత కేటాయిస్తారు అనేది ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్ణయం తీసుకోలేదు అలాగే అంటే ఇప్పుడు ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి కనుక బీసీ జాబితాలో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు పెంచి కేవలం 5 శాతం రిజర్వేషన్లను మాత్రం బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ పన్నాగం పన్నుతోంది,ఈ కుట్రలను సామాన్య బీసీ ప్రజానీకం తిప్పి కొడుతుంది,విలైతే రాష్ట్ర ప్రభుత్వం పరిదిలో ఉన్న విద్యా ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచవచ్చు కదా, ముస్లింలకు మైనార్టీ హోదాలో 4 శాతం రిజర్వేషన్ గతంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఇవ్వడం జరిగింది, తర్వాత ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో 10% రిజర్వేషన్లు కూడా ముస్లింలు పోటీపడి ఉద్యోగాలు సంపాది స్తున్నారు రాజకీయంగా అవకాశాలు పొందుతున్నారు, ముస్లింలు 12 శాతం ఉంటే 24% రిజర్వేషన్ అమలవుతుంది మరి బీసీలు రాష్ట్రవ్యాప్తంగా 56% ఉంటే వీళ్లకు 42 శాతం లో 10 శాతం ముస్లింలకు పోతే 32 శాతం రిజర్వేషన్ ఉంటుంది, కావున ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసేదేమి లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వం కి గనుక చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు బీసీలు గా ఉన్న ఉత్పత్తి కులాలకు మాత్రమే రాజ్యాంగపరంగా రిజర్వేషన్ అమలు పరచాలి మతాలకు అనుగుణంగా రిజర్వేషన్ అనేది రాజ్యాంగంలో లేదు అని ఆయన అన్నారు.

# ఘనంగా ప్రొ " జయశంకర్ జయంతి

### - పూలమాల వేసి నివాళులు అర్పించిన డాక్టర్ మట్టా దయానంద్ .




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రొ " జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అనిపించినారు. అనంతరం స్థానిక యు పి ఎస్ స్కూల్ లో మరియు అంగన్వాడీ భవనం లో పాఠశాల చిన్నారులకు స్వీట్స్ అందించి స్కూల్ లో మధ్యాహ్న భోజనం ను స్వయంగా పరిశీలించారు.

# అండర్ 14 క్రికెట్ పోటీలకు రమేష్ స్కై స్కూల్ జట్టు

### -షేక్ ముజాహిద్ కెప్టెన్సీలో క్రికెట్ జట్టు

### - మొదటి మ్యాచ్లో విజయం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి రమేష్ స్కై స్కూల్ క్రికెట్ జట్టు కొత్తగూడెంలో జరిగే రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 14 ట్రోఫీలో పాల్గొంటున్నారు. 15 మంది సభ్యులతో కూడిన రమేష్ స్కై స్కూల్ క్రికెట్ జట్టుకి షేక్ ముజాహిద్ నాయకత్వం వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో క్రీడలను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 14 ట్రోఫీకి షేక్ మ్యుజహిద్ (10 వ తరగతి) కెప్టెన్సీలో అండర్ 14 ట్రోఫీ లో ఆడనున్న జట్టు బుధవారం కొత్తగూడెం బయలుదేరి వెళ్లారు. బుధవారం శ్రీ చైతన్య ఖమ్మం జట్టుతో ఆడిన మొదటి మ్యాచ్లో రమేష్ స్కై స్కూల్ జట్టు మూడు రన్స్ తేడాతో విజయం సాధించింది. జట్టు కెప్టెన్ షేక్ ముజాహిద్ మూడు ఓవర్లు బౌలింగ్ చేసి ఆరు పరుగులు పరుగులు మాత్రమే ఇచ్చి ఒక వికెట్ తీసుకొని అలాగే బాలమణి కంటా 27 పరుగులు చేసి ఒక వికెట్ తీసి జట్టుకి తొలి విజయాన్ని అందించారు. ఈ సందర్భంగా 15 మంది జట్టు సభ్యులకి, కెప్టెన్ కి, జట్టు కోచ్ మారుతి సుజుకి, రమేష్ స్కై స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకుల బృందం విజయాన్ని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇసుక ట్రాక్టర్ బీభత్సం

### - ఒక మహిళపై దూసుకెళ్లిన ట్రాక్టర్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
పెనుబల్లి మండలంలో వద్ద ఇసుక ట్రాక్టర్ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం కొండ్రుపాడు గ్రామం నుండి అక్రమంగా వియంబంజర్ కు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నాయకుల గూడెం గ్రామంలో ఒక ఇంటి మొత్తలోకి దూసుకెళ్లి ఇంటి ఆవరణంలో ఇంటి పనులు చేసుకుంటున్న కాసిని రాదా రుక్మిణి అనే ఆ ఇంటి ఆమెను ట్రాక్టర్ ఢీ కొట్టింది. బాధిత మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన మహిళను స్థానికులు108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో రోడ్డు ప్రక్కన నిలుచున్న స్థానికులు ట్రాక్టర్ మీదకు దూసుకు వస్తుందన్న విషయాన్ని గ్రహించి తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లతో మితిమీరిన వేగంతో తరలిస్తుండగా ప్రమాదం జరిగిందని స్థానిక గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బోనకల్ లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి, మధిర బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమలరాజు ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్వరాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, బిఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, నాయకులు యార్లగడ్డ రమేష్, పారా ప్రసాద్, చిట్టోజి శ్రీనివాస్, వడ్డే నరేష్, తన్నీరు పుల్లయ్య, నాగరాజు, గద్దల వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఆగం

-విద్యార్థుల జీవితాలతో చెలగాటం
-అనుమతులు లేకుండా రెండు సంవత్సరాలుగా విద్యాబోధన
-విద్యాశాఖ అధికారులు హెచ్చరించిన తీరు మారలే
-శ్రీ చైతన్య పాఠశాలకు తాళం






చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- పిల్లల భవిష్యత్తు బాగు ఉంటుందని ఉన్నత శిఖరాలను అధిరోహించే దుకు బాటలు పడతాయి అనుకుంటే ఆదిలోనే వాళ్ళ భవిష్యత్తును ఆగం చేసే పరిస్థితి కనిపి స్తుంది. పేరున్న పాఠశాల అని చేర్పిస్తే మొదటికే మోసం వచ్చినట్లుంది ఈ విద్యార్థుల పరిస్థితి. అనుమతులు ఉన్నాయం టూ మోసపూరితపు మాట లతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకొని పాఠశా లలో చేర్పించుకున్నారు. అనుమతులు లేవంటూ ఎవ్వరైనా అడిగితే ఉన్నాయంటూ బుకాయిస్తూనే రెండు సంవత్సరాలుగా అనుమ తులు లేని పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిస్తూ వస్తున్నారు. చివరకు విద్యాశాఖ అధికారులు ఆ ప్రైమరీ పాఠశాలకు తాళం వేస్తే కానీ వీళ్ళ మోసం బయటపడలేదు. అసలు విషయం బయట పడినప్పటికీ బుకా యిస్తూనే మాకు అనేక బ్రాంచ్ లు ఉనా న్నయంటూ ఇంకా కల్లబొల్లి మాటలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసేందుకే చూస్తుంది మండలంలోని నంద తండా పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠ శాల యాజ మాన్యం.ఆ పాఠశాల యాజమాన్యం. నందు తండ పంచా యతీ పరిధిలో గత రెండు సంవత్సరాల క్రితం శ్రీ చైతన్య పాఠశాల ను ప్రారంభించారు. అయితే ఈ పాఠశాలకు అనుమతులు లేనప్పటికీ అనేకమంది విద్యార్థులను చేర్పించుకొని విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఎల్ కే జీ, యు కె జీ,1 వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు విద్య బుద్ధులు నేర్పే అర్హత లేకున్నప్పటికీ అక్రమంగా పాఠశాలను నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపా యలను గడిస్తుంది ఈ పాఠశాల యాజమాన్యం. గతంలో అనేకమార్లు మండల విద్యాశాఖ ఉన్నత అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు నోటీసులను కూడా ఇచ్చారు. అయినా తీరు మార్చుకోకుండా అనుమతులు పొందకుండా పాఠశాలను నడుపు తూనే ఉన్నారు. దీంతో బుధవారం




మండల విద్యా శాఖ అధికారి బాలాజీ జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పాఠశాలను సీజ్ చేశారు. దీంతో అనుమతులు లేని ఈ పాఠ శాలలో ఎల్ కె జి యూకేజీ, 1 నుంచి 5 వ తర గతి వరకు చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థు లను ఆ పాఠశాలకు సంబంధించి అనుమతులు ఉన్న మరో బ్రాంచ్ కి విద్యార్థు లను తరలించారు. ఈ అను మతులు లేని పాఠశాల విషయం బయట పడడంతో ఆ విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందో ళన వ్యక్తం చేస్తు న్నారు. ఒకవేళ ఇక్కడ ఆ పాఠశాల యాజమాన్యం బ్రాంచ్ లు లేకుంటే తమ విద్యార్థుల భవిష్యత్తు ఏంటి అని ప్రశ్ని స్తున్నారు. ఇకముందు ఇటువంటి పరిస్థితి ఇతర విద్యార్థులకు రాకుండా ఉన్నత విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని అనుమతులు లేని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకో వాలని విద్యార్థుల తల్లిదండ్రులు , ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రారంభమైన మొదట్లోనే అనుమతులు లేని పాఠశాలను గుర్తించి సీజ్ చేయడం పట్ల మండల విద్యాశాఖ అధికారి బాలాజీని పలువురు ప్రశంసిస్తున్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

## అంగన్వాడి టీచర్ బానోతు జ్యోతి




లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)- పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడింది తల్లి పాలు అని రెండేళ్ల వరకు కచ్చితంగా తల్లిపాలే పట్టించాలని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గంగమ్మ కాలనీలో బుధవారం ర్యాలీ చేపట్టారు .అనంతరం బాలింత స్త్రీల ఇంటిని సందర్శించి అప్పుడే పుట్టిన బిడ్డలకు గంటలోపే తల్లిపాలు పట్టించాలని తల్లిపై బాధ్యత ఉందన్నారు తల్లిపాలలో ఉన్న పోషకాలు పిల్లలకు వాటి వల్ల పెరిగే రోగనిరోధక శక్తి ప్రయోజనాలను ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి వివరించారు . గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రం అండగా ఉంటుందని పుట్టింటి బిడ్డ సంక్షేమం కోసం తల్లి ప్రాముఖ్యతను కల్పించు ఈ వారోత్సవాలను ప్రతి గర్భిణీ గుర్తించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు గర్భి స్త్రీలు బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్, జయశంకర్ లకు నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణ పరిధిలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ కళాకారుడు గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్, సుష్మా స్వరాజ్ లకు ఘనంగా నివాళులర్పించారు. కాల్ మచ్చా బస్ స్టేషన్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమానికి రషీద్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో బుడగం నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి నాయకులు వి కొండలరావు, నిర్వాహకులు ఎస్కే బాషా గద్దర్, శ్రీపాద నబీ సాబ్, సత్యనారాయణ ,నిమ్మల రాంబాబు, ఉబ్బన శ్రీను, ఐలయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకానికి మారు పేరు సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

-దేశవ్యాప్తంగా బ్రాంచ్ లు: రూ.కోట్లల్లో రుణాలు
-ఖమ్మంలో హోమ్ లోన్ కొత్త ప్రాంగణం ప్రారంభం







ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ : వినియోగదారుల నమ్మకానికి మారు పేరుగా సుందరం ఫైనాన్స్ సంస్థలు నిలిచాయి. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో బ్రాంచ్ లు కొనసాగుతున్నాయి. సుందరం హోమ్ లోన్స్ కు సంబంధించి ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు కటకం హోండా షోరూం పైన కొత్త ప్రాంగణంలో పునరుద్దరించబడిన శాఖను బుధవారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభించారు. నేషనల్ బిజినెస్ హెడ్ జి ఆనంద న్, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ఏరియా హెడ్ ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజనల్ హెడ్ మల్లేష్, ఖమ్మం క్లస్టర్ హెడ్ మంగళగిరి నాగ రవి ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ మౌలాలి, ఛానల్ రిలేషన్ షిప్ ఏ.జీ.ఏం. శ్యామ్ చంద్రన్, ప్రాజెక్ట్ అండ్ ఛానల్ రిలేషన్షిప్ జి.ఎం. కుమరేష్ బాల సుబ్రహ్మణ్యం,ఏ.జీ.ఎం. శివ వినోద్ కుమార్ రూలోన్స్ ఏపీ అండ్ తెలంగాణ హెడ్లలిత ఆదిత్య. హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో వక్తలు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కోసం ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు, సత్వర రుణ మంజూరి, పంపిణీ చేస్తామన్నారు. పత్రాల భద్రత కోసం అత్యాధునిక మౌలిక సదుపాయాలు, రుణ నిబంధనలు తెలియజేయడంలో ఎటువంటి అస్పష్టత ఉండదని తెలిపారు.p గృహ, స్థల, బదలాయింపు, ఇంటి విస్తరణ, గృహ మెరుగుదల రుణాలు, అదనపు రుణం (టాప్ అప్) , ఫిక్స్ డిపాజిట్లు అందజేస్తామన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సహా గుజరాత్, కర్నాటక, కేరళ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా, రాజ స్థాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో తమ సంస్థలు విస్తరించా యని వారు వివరించారు. ఖమ్మం బ్రాంచ్ మెరుగైన స్థానంలో ఉందని 600 మంది కస్టమర్లతో 200 కోట్ల రూపాయల టర్నోవర్ తో నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. ఇంకా 100 కోట్ల రూపాయల లక్ష్యంతో ముందుకు సాగుతామన్నారు. ఇక్కడ సుందరం ఫైనాన్స్ కు సంబంధించి 2,500 మంది కస్టమర్లతో సేవలం దిస్తున్నామని తెలిపారు. అల్పాదాయక వర్గాలకు గృహ రుణాలు అంద జేస్తామన్నారు. రూ 7,000 నెలసరి ఆదాయం వచ్చే ప్రతి ఒక్కరికి తమ సంస్థ రుణాల అందజేస్తుందన్నారు. చిన్న చిన్న సమస్యలను అధిగమించి 99% మందికి రుణాలు అందజేసేందుకు సుందరం ఫైనాన్స్ చేయూతనందిస్తుందన్నారు. ఇక్కడ జరిగిన కార్యక్రమంలో సుందరం ఫైనాన్స్ సంస్థల ఉద్యోగులు, వినియోదారులు, రుణ ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన...

## -మధిర పట్టణ ఎస్.ఐ కిశోర్‌కుమార్



మధిర, సూర్య మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మధిర టౌన్ ఎస్ఐ కిశోర్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీనిధి జూనియర్ కాలేజీలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వారి తల్లిదండ్రులకు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు.వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనవసరమైన లింకులపై క్లిక్ చేయొద్దన్నారు. అటువంటి లింకులు వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో అనవసరమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపి అనేక నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఒకవేళ సైబర్ నేరగాళ్ల బారిన పడితే తక్షణమే ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం పాల్గొంది.

# పాఠశాలలో నోట్ బుక్స్ పై బెల్టులు అందజేత

వైరా సూర్య మేజర్ న్యూస్:

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వప్రాథమిక పాఠశాలలో 42 మంది పిల్లలకు బెల్టులు టైలు నోట్ బుక్స్ డ్రస్సులను అందించారు తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండో తరగతి మూడో తరగతి చదువుతున్న పిల్లలను దత్తత తీసుకొని వీటిని అందించారు దాతలు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వాసుదేవ శాస్త్రి పిల్లలకి డ్రస్సులు ఎరేజర్స్ పెన్సిల్స్ ను అందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ చింతలపూడి వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆమడ దూరం

-మాజీ ఎంపిపి, సిపిఎం నాయకురాలు బొంతు సమత

వైరా సూర్య మేజర్ న్యూస్:-

వైరా మున్సిపాలిటీ గా ఆవిర్భవించి ఏడు సంవత్సరాలు పూర్తి అయిన అభివృద్ధి లో అమడ దూరం లో ఉంది అని వైరా మాజీ ఎంపీపీ, సిపిఎం నాయకులు బొంతు సమత అన్నారు. బుధవారం సుందరయ్య నగర్ సిపిఎం శాఖ సమావేశంలో సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు కనీస సౌకర్యాలు డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, మంచి నీళ్ళు కూడా అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అన్నారు, సుందరయ్య నగర్ లో ఖాళీ స్థలాల్లో చెట్లు పెరిగిపోయి అడవిని తలపించే పరిస్థితి నెలకొంది అన్నారు, మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్ కె నాగుల్ పాషా సిపిఎం సీనియర్ నాయకులు, కురుకుంట్ల శ్రీనివాసరావు ఎస్ కె జమాల్, మల్లెంపాటి ప్రసాద్,నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కు ఆగస్టు 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్న రూ.20.00 లక్షలు ఆర్థిక సహాయం కొరకు ధరఖాస్తు చేసుకొనుటకు గడువు ఆగస్టు 31 వరకు పొడిగించడం జరిగిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా యుఎస్ఏ,,కెనడా,జర్మనీ,ఫ్రాన్స్,యు.కే,సింగపూర్, జపాన్,సౌత్ కొరియా,ఆస్ట్రేలియా,న్యూజిలాండ్‌లాంటి 10 దేశాల్లో అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థినీ, విద్యార్థులు వెబ్ సైట్ https://telangana epass.cgg.gov.in లో ధరఖాస్తు చేసుకోవాలని,ఆన్ లైన్ చేసుకున్న దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కార్యాలయము రూమ్ నెం. ఎస్-34, సెకండ్ ఫ్లోర్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), వి.వి. పాలెం, ఖమ్మం జిల్లా నందు సమర్పించాలని కోరారు.

# జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పరితపించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్

-తెలంగాణ ఉద్యమకారుల ఆద్వర్యం లో ఘన నివాళులు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం,జూ?ఎండ్ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ప్రతి నెల 25,000 రూపాయల పెన్షన్, ఉచిత రైల్వే మరియు బస్సు ప్రయాణం , సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ తొలి ఉద్యమ సమయంలో నాటి నుంచి స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన పోరాటపటిమ నేటితరం నాయకులకు , ప్రజానీ కానికి ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు . ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ , ముల్కీ నాన్ ముల్కీ అనే నినాదాలతో మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర లక్షలాదిమంది తెలంగాణ ప్రజలను జాగృతం చేసిందని చెప్పారు . మహా మేధావి అయిన ఆచార్య జయ శంకర్ సార్ కు ఇవే మా ఘన నివాళులని అన్నారు . ఈ కార్యక్రమంలో దోకుపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , బచ్చల పద్మచారి , జడల వెంకటేశ్వరావు , లింగనబోయిన సతీష్ , గట్టు మోహన్ రావు , పసుపులేటి కృష్ణమూర్తి , అజ్మీరా వీరన్న , ఎస్.డి.బురాన్ , ఆసిఫ్ , బనోత్ రమేష్ , అల్లిక సంతోష్ యాదవ్ , పెళ్ళూరు విజయ్ కుమార్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కొరివి ధనలక్ష్మి , కామణి అనంత లక్ష్మి , ధనలక్ష్మి , స్వరూప , కమలమ్మ , వీరభద్రం , భుక్య శ్రీనివాస్ నాయక్ , రాజేష్ , గోవింద్ , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు .

# అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతదేహాలకు అంత్యక్రియలు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు మృత దేహాలకు అంత్య క్రియలు నిర్వహించినట్లు అన్నం సేవా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అన్నం శ్రీనివాస రావు తెలిపారు.ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రానికి చెందిన కేసా కార్తీక్ 40 సంవత్సరాలు అవివాహితుడు. దీర్ఘకాల వ్యాధితో మర ణించగా ఇతనికి తండ్రి లేడు తల్లి వయోవృద్ధురాలు అనారో గ్యంతో ఉండి కుమారుడి మృతదేహం అంత్యక్రియలు చేసుకునే ఆర్థిక స్తోమత లేక వైరా పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా వైరా ఎస్సై రామారావు, మృతుడి తల్లి తన కుమారుడి అంత్యక్రియలు చేయమని ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఖమ్మం నుండి అంబులెన్స్ లో అన్నం ఫౌండేషన్ వైరా చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం బల్లేపల్లిలోని వైకుంఠధామానికి తరలించి అంత్యక్రియలు చేయడం జరిగింది. మరొక మృతదేహం ఇటీవల ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని మామిళ్ళగూడెం ప్రాంతంలో గుర్తుతెలియని 75 సంవత్సరాల వృద్ధురాలు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోగా రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని పరిశీలించగా ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచినారు ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించి రైల్వే పోలీస్ వారు ఈ మృతదేహానికి అంత్యక్రియల నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మార్చురిలో ఉన్నటువంటి మృతదేహాన్ని రైల్వే పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# కొనసాగుతున్న సామాజిక తనీఖీ ప్రజావేదిక సభ

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు చెందిన సామాజిక తనీఖీ నివేదికల పై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజావేదిక ను నిర్వహించారు .మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనుల పై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించిన పనుల పై సామాజిక తనీఖీ నిర్వహించారు.మొత్తం 32 గ్రామపంచాయతీలకు గాను 11 గ్రామపంచాయతీలు పూర్తిగా నివేదికలు పూర్తి చేశారు.వీటిలో పలు గ్రామాలలో మస్టర్ల నమోదు లో దిద్దుబాటు ఉన్నట్లు గుర్తించారు.మరి కొన్ని పంచాయతీలలో ఉపాధి నిధులతో నాటిన మొక్కలు ఎండిపోయినట్లు తేలింది. పంట కాలువలు చెత్తచెదారం తో నిండి ఉన్నట్లు నివేదికలో వివరించారు.ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు రికవరీ చేయాలని ఆదేశించారు.పలు పంచాయతీలకు చెందిన కొంత మంది అవకతవకలు జరిగినట్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు. గురువారం సాయంత్రం వరకు సామాజిక తనీఖీ ప్రజావేదిక జరుగుతుందని అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అడిషనల్ పిడి శిరీష మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీదేవి, రమేష్,డి వివో సక్రియ,ఏవి ఓ పవన్,వీరయ్య, ఎస్ఆర్పి చెన్నకేశవ, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, ఏ ఈ.ప్రసాద్, ఈజీఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ముసుగులో కాంగ్రెస్ మతపరమైన ఆటలు

**-జంతర్ మంతర్‌కు బీసీలు కరువై, పేమెంట్ ప్రదర్శకులు**
**-42 శాతం రిజర్వేషన్ అంతానాటకం**
**-ముస్లింల రిజర్వేషన్‌కి బీసీ ముసుగు**
**-మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు .**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల పేరిట మత రాజకీయాలకు దారితీసే కుట్రను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని, బీసీల హక్కులను ముస ుగుగా ఉపయోగిస్తూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనే అజెండాతో ముందుకు సాగుతుండటం బాధాకరమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగ ళవారం ఖమ్మం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ధర్నా ప్రయోజనాల వెనుక దాగిన అసలైన లక్ష్యాన్ని బహిర్గతం చేశారు."డిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీల హక్కుల కోసం కాదు. అది పూర్తిగా ముస్లింలకు రిజర్వేషన్ కల్పించే ప్రయత్నమే. బీసీ రిజర్వేషన్ బిల్డప్‌తో మతపరమైన వర్గాలకు లాభం చేకూర్చాలన్నదే వారి దుశ్చింతన," అని మండిపడ్డారు.నిజమైన బీసీ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను వేదికగా పెట్టుకొని ముస్లింలకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. "బీసీలకు ఐదు శాతం, ముస్లింలకు పక్కాగా ఇరవై శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న కాంగ్రెస్ విధానం రాజ్యాంగానికి విరుద్ధం. మతపరమైన రిజర్వేషన్ అనేది రాజ్యాంగం స్పష్టంగా నిషేధించింది," అని స్పష్టం చేశారు.జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాకు బీసీల మద్దతు కరువై, పేమెంట్ ఆర్టిస్టులను తీసుకెళ్లి బంధువుల మధ్య తలెత్తే దయనీయ దృశ్యాలను కనిపించేలా చేశారు. "ఇది బీసీలకు సంఘటన కాకుండా బీజేపీపై కుట్రగా అభివర్ణించాల్సిన స్థితి. కాంగ్రెస్ నేతలు సమాజాన్ని మోసం చేస్తున్నారు," అని విమర్శించారు.

**ఒక బీసీని సీఎం చేసిన దాఖలా ఉందా?**
బీసీల హక్కులపై పెద్ద గొంతుగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క బీసీ నేతను కూడా ముఖ్యమంత్రిగా చేసిందా? అని ప్రశ్నించారు. "బీసీ లు వాడుకునే వస్తువులుగా మారిపోయారు. పదవులు బీసీలకు ఇవ్వడం కన్నా తమ నేతల కులరాజకీయాలకు మాత్రమే ఉపయో గపడుతున్నాయి," అని మండిపడ్డారు."బీసీ డిక్లరేషన్ కేవలం మాటల మాయ. బడ్జెట్‌లో దానికి ప్రతిఫలించేదేమీ లేదు. రూ. 20 వేల కోట్ల సబ్ ప్లాన్ హామీ గాలికి వదిలేశారు. ఇది బీసీలను మోసం చేసే అత్యంత ఘోరమైన రాజకీయ వ్యూహం," అని పేర్కొన్నారు.

**కేంద్రంలో బీసీ అభ్యున్నతికి బీజేపీ కృషి.**
బీజేపీ పాలనలో బీసీల అభ్యున్నతి కోసం అనేక ప్రయోజనాత్మక పథకాలు అమలవుతున్నాయని, ప్రధానమంత్రి ముద్రా యోజన, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్, బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడం వంటి విషయాలను ఉదహరించారు. "మేం హామీ ఇచ్చిన వాటిని నెరవేర్చే బాటలో ఉంటాం. కాంగ్రెస్‌లా మాటలు చెబుతూ మోసంచేయం," అని ఆయన హామీ ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించిన ఆయన, "ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని భయపడి బీసీ రిజర్వేషన్ బిల్లు లేవనెత్తారు. కానీ దాన్ని సీరియస్‌గా తీసుకోనవసరం లేదు. ప్రజలు మోసాల్ని గుర్తించగలరు," అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈ వి రమేష్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, ఆల్లిక అంజయ్య, కుమిలి శ్రీనివాసరావు, పమ్మి అనిత,తడుపునూరి రవీందర్ , రుద్రగాని మాధవ్,జ్యోతుల యుగంధర్ పాల్గొన్నారు.

## ఆగష్టు 8,న జీలచెరువులో జరిగేచేయూత పెన్షన్ దారుల సన్నాహక సమావేశానికి కి మందకృష్ణ మాదిగ రాక

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని. కాంగ్రె స్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000రూ వికలాంగులకు 6000 రూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 000 రూ పెన్షన్ పెంచాలని ఆగస్టు 13,న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహాగర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఈనెల 8 న పాలేరు నియోజకవర్గ లోని జీలచెరువు గ్రామానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేయూత పెన్షన్ దారుల సన్నాహక సమావేశానికి మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా. తిరుమలాయ పాలెం మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ విస్తృతంగా పర్యటన నిర్వహించి.అనంతరం తిరుమలా యపాలెం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000రూ వికలాంగులకు 6000 రూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూ పెన్షన్ పెంచాలని ఆగస్టు 13,న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహాగర్జన సభను జయప్రదం చేయుట కొరకే నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశాన్ని నియోజకవర్గంలో ఉన్న చేయూత పెన్షన్ దారులందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వికలాంగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు అజ్మీరా భారతి , ఎస్ డి సైదాబీ,భయ్యా ఎల్లయ్య, ఏనుగంటి శైలజ, ఐతరాజు లక్ష్మి, బాలయ్య జిల్లాలోని వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన వృద్ధులు వితంతువులు,వికలాంగులు, ఒంటరి మహిళలు, పింఛన్ దారులు పాల్గొన్నారు.

## దొంగ ఐడీలతో కార్యదర్శుల లీలలు..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**




ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గల పలు పంచాయతీల్లో విధులకు హజరు కాకు ండానే అయిన ట్లు ఫేక్ అటెండెన్స్ అప్లో డ్ చేసి అధికారులను తప్పు దొవపట్టించిన 23 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్? నోటీసులు జారీ చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యద ర్శులు హాజరులో మోసపూరిత పద్ధతులకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శుల పై క్రమశిక్షణ, క్రిమినల్ చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. రూరల్ మండలంలోని కొండా పురం, పోలిశె ట్టిగూడెం, పోలేపల్లి, తనగంపాడు, కాచిరాజీగూడెం పంచాయతీ కార్యదర్శులతో పాటు మిగిలిన మండలాల కార్యదర్శులకు, బోనకల్? ఎంపీవోకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఎల్‌పీవో రాంబాబు తెలిపారు. చాల మంది తమ ఫోటోలకు బదులు మల్టీపర్పస్ వర్కర్ల ఫోటోలు, ఇతర ఫోటోలు అప్లోడ్? చేసి మోస పూరిత పద్ధతులు పాల్పడ్డారు. 2025 జూన్? 1 నుంచి గ్రామాలలో కార్యదర్శులు తమ విధులకు సక్రమంగా హజరు కావడం కోసం ప్రభుత్వం ఫేస్? రికగ్నైజేషన్ యాప్‌ను తీసుకవచ్చింది. ప్రతి రోజు కార్యదర్శులు తమకు కేటాయించిన పంచాయతీ కార్యాలయ ానికి వెళ్లి విధులకు హజరైనట్లు ఫోటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కానీ కొందరు కార్యదర్శులు విధులకు ఎగనామం పెట్టి తమ ఫోటోకు బదులు వేరే వాళ్ల ఫోటోలను అప్‌లోడ్ చేసినట్లు అధికారుల పర్యవేక్షణలో తేలింది. దీంతో డీపీవో విషయాన్ని కలెక్టర్‌కు తెలపడంతో సదురు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన వివరణలను తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్‌కు పంపారు. దొంగ ఐడీలతో కార్యదర్శులు విధులకు హజరుకాకున్నా హజరైనట్లు నమోదు చేసుకున్న 23 మంది కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కలెక్టర్‌బోనకల్ మండలంలోని ఇద్దరు కార్యదర్శులను సస్పెండ్ చేశారు. కార్యదర్శులు నోటీసులకు వివరణ ఇచ్చారు. తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్?కు పంపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని డీఎల్పీఓ తెలిపారు."

## వైరా ఎస్సై పి రామారావు ను సన్మానించిన జర్నలిస్టులు

**-సేవా కార్యక్రమాల్లో రామారావు కృషి అభినందనీయం: ఏనుగు వెంకటేశ్వరావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**
వైరా ఎస్సై పి రామారావు తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమలలో ఆయన చేస్తున్న సెవలు ఎంతో అభినందనీయమని ప్రజాపక్షం బ్యూరో టి యు డబ్ల్యూ ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు అన్నారు. తల్లాడ ఆర్బి గార్డెన్ లో జరిగిన కార్యక్ర మంలో వైరా ఎస్సై పి రామారావు ను తల్లాడ మరియు ప్రజాపక్షం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టి యు డబ్ల్యూ జె ఐ జె యు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు తల్లాడు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బహుదూర్ సీతారాముల మరియు టికే ప్రసన్నన్ తో కలిసి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఏనుగు వెంకటే శ్వరావు మాట్లాడుతూ ఎస్సై పి రామారావు కృత్రిమ కాలులు ఏర్పాటు విషయంలో ఎంతో చోరీలు చూపుతు ఎంతోమంది వికలాంగులకు అండగా నిలబడి వారు నడిచే విధంగా కాలు ఏర్పాటు చేయడంలో తన వంతు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి -మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన నివాళ్లు అర్పించారు అ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమైనవిగా ఎప్పటికీ నిలుస్తాయి అన్నా రు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయా ంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన సేవలకు గౌరవ ంగా ఒక విశ్వవిద్యాలయానికి, ఒక జిల్లాకు ఆచార్య జయశంకర్ పేరు పెట్టిన సందర్భాన్ని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయన ఆశయా లను తెలుసుకొని ఆ దిశగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించారు. ఆచార్య జయశంకర్ తన విద్యా జీవితం మొత్తాన్ని తెలం గాణ హక్కుల కోసం అంకితం చేసారని విద్యావేత్తగా, పరిశోధకుడిగా, ఉద్యమ నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమంతా కలిసి నడవాలని అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని నామ తన సందేశంలో తెలిపారు.

# మూగజీవాలు, పాడిపశువుల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి

-ఖమ్మం రాపర్తినగర్ లోని ప్రభుత్వ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.







ఖమ్మం (సూర్య బ్యూరో):

మూగజీవాలకు వైద్యులు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని, పశు వైద్యానికి అవసరమయ్యే మందుల కొరత రానివ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్ రాపర్తినగర్ లోని ప్రభుత్వ జిల్లా పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పశు వైద్యశాలలో ఉన్నటువంటి మందులు, స్కానింగ్ రూం, శస్త్రచికిత్సల థియేటర్, ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. వర్షాలు పడుతున్నందున మూగజీవాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించాలని తెలిపారు. పశు వైద్యానికి అవసరమైన మందుల కొరత రాకుండా, ఉన్నటువంటి మందులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. పశు వైద్యులు నూతన వైద్య సేవలతో కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పశువుల ఆరోగ్యాలను సంరక్షించాలని అన్నారు. పశువైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. వి. శ్రీనివాసరావు, సీనియర్ వైద్యులు డా. కె. కిషోర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అయోధ్య మృతి పట్ల తుమ్మల దిగ్భ్రాంతి

సూర్య ప్రతినిధి ఖమ్మం

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.తుమ్మల, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.పినపాక నియోజకవర్గం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివి వారి మృతి సిపిఐ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటు నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య ఇక లేరు అన్న విషయం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

## ఖమ్మంలో గద్దర్ అన్న వర్ధంతి సభ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ ఉద్యమ ధూంధాం తెలంగాణ సాంస్కృతిక సారథులు జానపద కళాకారులు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద గద్దర్ అన్న రెండవ వర్ధంతి సభ ఘన నివాళులర్పిస్తూ సభను నిర్వహించారు.తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ తెలంగాణ కలల సిద్ధాంతకర్త ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సభలో కవులు కళాకారులు ఉద్యమకారులు మేధావులు గద్దర్ అన్న అభిమానులు పాల్గొని సంతాప గీతాలను మరియు గద్దర్ అన్న జయశంకర్ సార్ చేసిన త్యాగాలను స్మరించుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ కవులు కళాకారులు పమ్మి రవి పాగి వెంకన్న పరకాల అజయ్ రమణ నందు మూస వెంకట్ ముత్యం బాలు మిమిక్రీ సుధాకర్ భద్ర ఫైర్ రవి జానపద కళాకారులు పోలూరి రాము ఆరంపల్లి సతీష్ దప్పుశ్రీకాంత్ అద్దంకి నరసింహారావు విజయ్ నాగేశ్వరరావు జై హిందు నంద్యాల నాగేశ్వరరావు

ప్రజా సంఘాల నాయకులు సీనియర్ జర్నలిస్ట్ చిర్రా రవి అడ్వకేట్ విజయ్ తిరుమల రావు సుగుణ రావు కాకి భాస్కర్ ప్రభాకర్ చారి వెంకన్న గొడ్డుగొర్ల నరేందర్ తెలంగాణ శ్రీను కిషన్ నాయక్ పసుపులేటి నాసరయ్య అర్వపల్లి విద్యాసాగర్ పగడాల నరేందర్ తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమ ఉద్యమకారులను ఉద్యమ అమరవీరులను స్మరించుకోవటం జరిగింది.

## పేరల్లి ప్రవీణ్, పగడాల విజయ్ ఏ చంటిపై పీడీ యాక్ట్ కొనసాగింపు: ఖమ్మం టౌన్ ఏసీపీ

ఖమ్మం (సూర్య బ్యూరో):

చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న రౌడీ షీటర్ పేరల్లి ప్రవీణ్,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ ఏ చంటి పై ప్రివెంటివ్ డిటెక్షన్ ( పి. డి యాక్ట్ ) ను కొనసాగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఖమ్మం టౌన్ ఏసీపీ. రమణమూర్తి తెలిపారు. నిందుతులు భూకబ్జాలు చేస్తూ... బెదిరింపులు పాల్పడుతూ... డబ్బులు డిమాండ్ వంటి వరుస నేరాలతో ప్రజలను భయభ్రాంతులకు గరిచేస్తున్న నేపథ్యంలో శాశ్వతంగా చెక్ పెట్టడానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఈ ఏడాది మే నెల 26 న ఖమ్మం టూ టౌన్ లో పి.డి యాక్ట్ అమలు చేయగా జులై 30 పగడాల విజయ్ ఏ చంటి పై ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లోపి.డి యాక్ట్ అమలు హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.

కాగా పీ డీ యాక్ట్ ను అడ్వైజర్ కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సు చేయడంతో ప్రభుత్వం. ఆమోదిస్తూ గతంలో ఉన్న పీడీ యాక్ట్ ను 12 నెలలపాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు..నిందితుడు గతంలో ఓ హత్య కేసుతో పాటు దోపిడీ, దౌర్జన్యలు, హత్యాయత్నం వంటి మూడు కేసుల్లో నేరాలు రుజువు కావడంతో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తూ....సత్ప్రవర్తనతో జైలు నుండి విడుదలై తిరిగి నేర ప్రవృత్తి కొనసాగిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇతనిపై ఖమ్మం , నల్గొండ జిల్లాలో నమోదు అయిన సుమారు 30 కేసుల్లో 21 కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్న పేరెల్లి ప్రవీణ్ కుమార్ ఏదైనా భూ వివాదం వుంటే తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా ఆక్రమించడం, బాధితులపై దౌర్జన్యం చేయడం, అడ్డుకున్న వారిని చంపుతానని బెదిరించడం నైజంగా మారిందని తెలిపారు.

పగడాల విజయ్ ఏ చంటిచట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ.. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న పగడాల విజయ్ ఏ చంటి 35సం,, పై పీడీ యాక్ట్ అమలు చేసినట్లు తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా జిల్లాలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న వారిపై తీసుకునే చట్టపరమైన కఠిన చర్యలలో భాగంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రహారం న్యూ కాలనీ చెందిన పగడాల విజయ్ హత్యయత్నం, దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, గుండాయిజం వంటి పలు కేసుల్లో కీలకమైన నిందితుడిగా వున్నట్లు తెలిపారు. పలు సందర్భాల్లో పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించినా, మళ్లీ అనతికాలంలోనే జామిని పై విడుదలై ఖమ్మంలో తరచూ తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.. ఇలాంటి అలవాటు పడిన నిందితుడి వల్ల ప్రజల భద్రతకు ముప్పు కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఇతని నేరాలు శాశ్వతంగా చెక్ పెట్టడానికి పి.డి యాక్ట్ అమలు చేసి నిందుతుడిని ఖమ్మం ఖానాపురం హవేలి ఇనస్పెక్టర్ భానుప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదు చంచల్ గూడ సెంట్రల్ జైలు తరలించినట్లు తెలిపారు.

## పంప్ ఆపరేటర్ పురుగుల మందు తాగి మృతి...

-ఏదులాపురం మున్సిపల్ పంప్ ఆపరేటర్ సిబ్బంది.

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



పురుగుమందు తాగి ఏదులాపురం మున్సిపల్ పంప్ ఆపరేటర్ మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జరిగింది. రూరల్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనుముల లచ్చిరెడ్డి (49) మున్సిపాలిటీలో పంపు ఆపరేటర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొద్ది రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ రావడంతో భార్య ఇల్లు విడిచి వెళ్లిపోయింది. అప్పటినుంచి మనస్తాపనతో బాధపడుతున్న లచ్చిరెడ్డి బుధవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుమందు తాగి తన మేనల్లుడు అయిన పురిడి పవన్ కుమార్ రెడ్డికి ఫోన్ చేసి విషయం తెలిపాడు. వెంటనే సంఘటన చేరుకున్న పవన్ కుమార్ రెడ్డి లచ్చిరెడ్డిని చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందు ఆయన బుధవారం మధ్యాహ్నం మరణించాడు .విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సమాచారాన్ని సేకరించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ముష్కరాజు తెలిపారు.

## మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

మనస్థాపానికి గురై ఆత్మహత్య కు పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామానికి చెందిన రాచబంటి నాగేశ్వరరావు (45) ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య ఇబ్బందులు మరోపక్క కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం తన ఇంటిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పని మీద బయటికి వెళ్లిన భార్య, కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసేసరికి ఫ్యాన్ కి వేలాడుతుండడంతో హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలపడంతో మృత దేహాన్ని మార్చురీకి తరలించారు. ఏన్కూరు మండలం జన్నారం నుండి మూడు సంవత్సరాల క్రితం గంగదేవిపాడు గ్రామంలో నివాసం ఏర్పరచుకు న్నారు. మృతుడుకి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# కూసుమంచిలో రెవెన్యూ లీలలు

**-బ్రతికుండగానే.. చంపేశారు..**
**-దరఖాస్తు చేసుకున్నది బర్త్ సర్టిఫికేట్ కోసం..**
**ఇచ్చింది డెత్ సర్టిఫికేట్, -ఇదేంటని అడిగితే ..**
**అసభ్యంగా ప్రవర్తించిన ఉద్యోగి, -క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటున్న బాధిత మహిళా**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**





బ్రతికి ఉన్న ఓ చిన్నారిని చంపేశారు.. బయటకాదండీ బాబు.. ఆన్ లైన్ లో.. రెవెన్యూ లీలలు ఆ విధంగా ఉన్నాయి..తన కుమార్తెకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని సదరు మహిళా దరఖాస్తు చేసుకుంటే.. డెత్ సర్టిఫికెట్ ను ఇచ్చి చేతులు దులుపుకున్నారు రెవెన్యూ ఉద్యోగులు.. ఇదేంటని ఆ ఉద్యోగిని అడిగితే ఇది ఇచ్చేదు ఎక్కువ అంటూ అసభ్యంగా ప్రవర్తించినట్లు బాధిత మహిళా మీడియా ముందు వాపోయింది. ఈ సంఘటన కూసుమంచి మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన కదారి మాద విద్య అనే రెండున్నర ఏళ్ళ బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం పుట్టిన ఆరు నెల తరువాత దరఖాస్తు చేసుకోగా పంచాయతీ లో రికార్డులు లేనందున తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోమని పంచాయతీ కార్యదర్శి చెప్పారు. కాగా సదరు బాలిక తల్లిదండ్రులు సంవత్సరం క్రితం బాలిక బర్త్ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. అప్పటి నుండి అవి సరిగా లేవు ఇవి సరిగా లేవంటూ రెవెన్యూ ఉద్యోగి కాలయాపాన చేశారు.ఆగస్టు 4 వ తేది బర్త్ సర్టిఫికెట్ కోసం కార్యలయానికి వెళ్లగా బర్త్ సర్టిఫికెట్ తహసీల్దార్ కార్యాలయం ముద్ర వేసి మరి చేతికి అందించారు. తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ వచ్చిందని సంతోష పడిన బాలిక తల్లి మమత కొద్ది సేపు తరువాత ఆ సర్టిఫికెట్ ను చూడగా షాక్ కు గురైంది.

**బర్త్ సర్టిఫికేట్ బదులు.. డెత్ సర్టిఫికేట్ ఇచ్చిన రెవెన్యూ శాఖ**

తన బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ బదులు డెత్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు చిన్నారి తల్లి గమనించింది. షాక్ గురైనా తల్లి మమత చాలా సేపు బాధపడింది. తక్షణమే రెవెన్యూ ఆఫీస్ కు వెళ్ళి డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన ఉద్యోగిపై మండిపడింది. అధికారిని ఇది ఏమిటని అడుగగా వెంటనే ఆమే దగ్గర నుండి లాక్కొని చింపివేసినట్లు బాధిత మహిళా తెలిపింది.

**బర్త్ సర్టిఫికేట్ ఇచ్చిన.. అందులో తప్పులు**

ఓ తప్పు చేస్తే.. ఆ తప్పుకు మరో తప్పు చేస్తారంటే ఇదేనేమో..డెత్ సర్టిఫికెట్ ఇచ్చిన రెవెన్యూ అధికారులు, దానిని తీసుకుని బర్త్ సర్టిఫికెట్ అందించారు. కానీ అందులో ఎక్కడ డెలివరీ అయినా వివరాలు నమోదు చేయలేదు. అది పంచాయతీ సెక్రటరికి చూపించగా ఆయన వెనక్కి పంపించాడు. దీంతో ఆగ్రహంతో ఉన్న మమత తిరిగి రెవెన్యూ ఆఫీస్ కు వచ్చి హాస్పిటల్ వివరాలను నమోదు చేయాలని అడిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఆ ఉద్యోగి మమత పై దురుసుగా ప్రవర్తించాడని మమతా వాపోయింది. నేను నీకు ఇది ఇవ్వడమే ఎక్కువ, అసలు నేను నీకు బర్త్ సర్టిఫికెట్ ఇవ్వను. తహసీల్దార్ ను వెల్లి అడుక్కో పో అంటూ ఆమెను తీవ్రంగా మందలించాడు. దీనితో వారు తహసీల్దార్ ను కలవడానికి వెళ్లగా తహసీల్దార్ రవి కుమార్ కోర్టు పని ఉండి కార్యాల యంలో అందుబాటులో లేకపోవడంతో బాలిక తల్లిదండ్రులు మీడియా మిత్రులను ఆశ్రయించగా, అసలు విషయం బయటకు పొక్కింది.

**చర్యలు తీసుకోవాలని డిమాండ్**

రెవెన్యూ శాఖలో ఉద్యోగులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారు. పనుల నిమిత్తం కార్యలయానికి వచ్చిన ప్రజలను ఇష్టం వచ్చినట్లు దుషించే అధికారుల పై సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**నేను కోర్టులో ఉన్నాను.. రాగానే విచారణ చేస్తాం:**
**తహసీల్దార్ రవికుమార్**

తాను బుధవారం కోర్టు పని ఉండి కార్యాలయానికి రాలేదని, జరిగిన విషయం నాదృష్టికి సదరు బాలిక తల్లిదండ్రులు ఫోన్ లో విషయం తెలిపారని, మీరు మరల రేపు కార్యాలయానికి వస్తే సరి చేసి ఇస్తామని తెలిపినట్లు ఆయన చెప్పారు. కాగా బుధవారం కార్యాలయం లో జరిగిన వివాదం తనకు పూర్తిగా తెలువదని అయన వివరణ ఇచ్చారు.

## నీటి తొట్టిలో పడి బాలుని మృతి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



పండితాపురం గ్రామానికి చెందిన బా దావత్ నాగరాజు కవితల కుమారుడు జయ రిషి వయసు రెండుసంవత్సరము లు.ఆడుకుంటూ ప్రమాదవ శాత్తు నీటి తొట్టిలో పడి మరణించినాడు. కళ్ళముందే రెండు సంవత్సరాల బాలుడు చనిపోవడంతో ఆ తల్లిదండ్రులు చుట్టుపక్కల వారు కన్నీరు మున్నేరుగావిలపిస్తున్నారు.

## కూసుమంచిలో కరెంట్ మోటార్లు, టైర్లు దొంగల అరెస్ట్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



కూసుమంచి పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ చోరీ ఘటనను పోలీసులు భద్రంగా ఛేదించారు. బుధవారం ఉదయం కూసుమంచి నుండి నాను తండా వెళ్తున్న రోడ్డులో శివాలయం దగ్గర వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు, అనుమానాస్పదంగా మూడుమంది వ్యక్తులు మూడు మోటార్ సైకిళ్లపై ప్లాస్టిక్ బస్తాలతో వెళ్తుండగా వారిని ఆపేందుకు యత్నించారు. అయితే వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించడంతో స్థానిక పోలీసులు అప్రమత్తమై వారిని పట్టుకున్నారు. విచారణలో వారు ఇటీవల కాలంలో ఈశ్వరమాదా రంలో దొంగతనానికి పాల్పడి ఐదు కరెంట్ మోటార్లు, పాలేరు పరిధిలోని హట్యా తండలో చిన్న కాలువ వద్ద ఏడుమంది రైతుల మోటార్లు చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. దొంగల వద్ద నుంచి 14 కిలోల కాపర్ వైర్, 7 కరెంట్ మోటార్లు, మూడు వాహన టైర్లు, దొంగతనానికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కూసుమంచికి చెందిన పుట్ట నరేష్ అలియాస్ శ్రీను (27), యాట రాజు (24), నిమ్మల రమేష్ (40), నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి దొంగతనాలు పెరుగుతున్న తరుణంలో, ఈ అరెస్టులు రైతుల్లో భద్రతా నమ్మకాన్ని కలిగించాయని పోలీసులు పేర్కొన్నారు.

## విద్యార్థులకు విద్య,పరిశుభ్రత, పౌష్టికాహారం ఎంతో ముఖ్యం..

**స్టేట్ డైరెక్టర్ విజయలక్ష్మి బాయ్....**

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**



కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, కళాశాల లో చదువుతున్న బాలికలకు విద్యతోపాటు పౌష్టికాహారం పరిసరాల పరిశుభ్రత పై ఉపాధ్యాలు దృష్టి పెట్టాలని ఎట్లాంటి పరిస్థితుల్లో కూడా. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని స్టేట్ డైరెక్టర్ విజయలక్ష్మి బాయ్ అన్నారు. కూసుమంచిలోని కేజీబీవీ పాఠశాలను. ఆమె సీ ఎం ఓ రాజశేఖర్ తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. భోజనం వడ్డించే సమయం తో పాటు వండటం. పాత్రలు స్టోర్.. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని.. సూచించారు. కేజీబీవీ లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి రోజువారి మెనూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు కిచెన్ తనిఖీ చేశారు. స్టోర్లో నిల్వలు వాటి నాణ్యతను కూడా పరిశీలించారు.. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలతో పాటు స్నాక్స్ ని కూడా పరిశీలించారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి అనంతరం తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు... ఇటీవల కొన్ని పాఠశాల కళాశాలలో విద్యార్థుల ఆహార పదార్థాలపై వస్తున్న విషయాలను గమనించి భవిష్యత్తులో అలాంటివి జరగకుండా పాఠశాల బాధ్యులతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థుల ఫుడ్ లీడర్లు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు.. కూసుమంచి కస్తూర్బా పాఠశాల, కళాశాలలో. టాయిలెట్స్. మంచినీటి ని పరిశీలించారు.సీ. ఎం ఓ రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో నిత్యం విద్యార్థుల ఆహారంతో పాటు.. విద్య వారి శారీరక ఆరోగ్యం పౌష్టికాహారం వంటి వాటిపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని కోరారు... ముఖ్యంగా కేజీబీవీలో మొత్తం బాలికలే ఉండటం వల్ల.. జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.. పాఠశాల.. కళాశాల ప్రారంభం నుండి కామన్ ఎగ్జామ్స్ తో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ రాజకుమారి.. కళాశాల. పాఠశాల అధ్యాపకులు.. సిబ్బంది పాల్గొన్నారు

## అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఆగస్టు 3, 4 తేదీలలో హన్మకొండలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగంలో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బుధవారం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన ఖమ్మం జిల్లా క్రీడాకారులను కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలో ఆగస్టు 3, 4 తేదీలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన స్యాట్ జి (SATG) అకాడమీ అథ్లెటిక్స్ క్రీడాకారులు, ఖమ్మం జిల్లా క్రీడాకారులు పాల్గొని 23 బంగారు, 11 రజత ,11 కాంస్య పతకాలు మొత్తం 45 పతకాలు సాధించారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలో పథకాలు సాధిం చిన క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ యం.డి. గౌస్ ను కలెక్టర్ సన్మానించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, ఒలింపిక్స్ పోటీలలో కూడా పాల్గొని పథకాలు సాధించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి షఫీక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలలో మునగ, సీతాఫలం మొక్కలు నాటిన ఎంపీ ఓ ముత్యాలరావు





**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో గొందిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మునగ ప్లాంటేషన్ కార్యక్రమానికి ఎంపీఓ ముత్యాలరావు హాజరై మొక్కలను నాటి ప్లాంటేషన్ ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాలలో 80 మునగ, 40 సీతాఫల మొక్కలను నాటారు. అనంతరం ఎంపీఓ ముత్యాల రావు మాట్లాడుతూ మునగ మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని మునగ కాయలు, ఆకులు, పువ్వులలో పోషకాలు అధికంగా ఉంటాయని ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ చందు, పంచాయతీ కార్యదర్శి మధు, ఏఎన్ఎం ప్రమీల, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## యువ నాయకుడు సాయిల నరసింహారావును పరామర్శించిన గ్రామ అధ్యక్షుడు వెంకయ్య



**దమ్ముపేట, సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాయిల నరసింహారావు తండ్రి సాయిల వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మండలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిర్నేని వెంకయ్య బుధవారం సాయిల నరసింహారావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ క్రమంలోనే మృతుడు సాయిలు వెంకటేశ్వరరావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పరామర్శించిన వారిలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ కందుల సుబ్బారావు, పార్టీ నాయకులు దూధిగం రాంబాబు, అడపా పోలరావు, ధర్మారావు, ధారా రంగారావు, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నియంత్రించాలి

**యూనియన్ సభ్యత్వ వెరిఫికేషన్ విధానం కోల్ ఇండియా తరహాలోనే అమలవ్వాలి**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నియంత్రించాలని, యూనియన్ సభ్యత్వ వెరిఫికేషన్ విధానం కోల్ ఇండియా తరహాలోనే అమల చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్ చేసింది. బుధవారం కార్పొరేట్ ఏరియాలోని ఆటో వర్క్‌షాప్ ప్రాంగణంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ వడ్డీ కాసులు అధ్యక్షతన పిట్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, వేజ్ బోర్డు సభ్యులు పి. మాధవ నాయక్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు టీవీఎస్ పవన్ కుమార్, పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవ నాయక్ మాట్లాడుతూ"సింగరేణిలో యూనియన్ సభ్యత్వ వెరిఫికేషన్ ప్రక్రియ సీక్రెట్ బ్యాలెట్ ద్వారా నిర్వహించబడుతున్న నేపథ్యంలో విపరీతమైన రాజకీయ జోక్యం పెరిగిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో కార్మిక సంఘాలు రాజకీయ నాయకులను ఉపయోగించుకుంటూ, డబ్బు రాజకీయాలతో కార్మికులను ప్రలోభపెట్టి విజయం సాధిస్తున్నాయని ఆరోపించారు. దీంతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు తమ అధికారం ద్వారా సంస్థను దుర్వినియోగం చేస్తున్నాయని, పిట్ సెక్రటరీలు కూడా లేకుండా కొంతమంది అధికార రాజకీయ నాయకులు అధికారంలోకి వచ్చారని, దీనివల్ల కార్మికులు మోసపోతున్నారన్నారు.కోట్ల రూపాయలతో ఎన్నికలు గెలిచి వచ్చిన నాయకులు తర్వాత కార్మికుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తూ కాంట్రాక్టీకరణను వేగంగా పెంచుతున్నారన్నారు. ఇది సింగరేణి సంస్థ మనుగడకే ప్రమాదంగా మారుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సొంతింటి పథకం, ఇన్కమ్ టాక్స్ రీయింబర్స్‌మెంట్ లాంటి హామీలు వాయువులా గాలిలో కలిసిపోయాయి. సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంస్థలు ట్రాన్స్కో, జెన్కో నుండి రావలసిన బకాయిలు రూ.39,661 కోట్లు పెరిగిపోయినా గుర్తింపు కార్మిక సంఘాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇదే తీరుగా సాగితే సింగరేణి కూడా ఆర్‌టీసీ లాగే మరో విపత్తుగా మారే ప్రమాదం ఉంది.దేశంలో బిఎంఎస్ మాత్రమే ఏ రాజకీయ పార్టీకి అతీతంగా పూర్తిగా కార్మిక హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తోందన్నారు. సింగరేణిలో కూడా రాజకీయ జోక్యాన్ని అరికట్టాలంటే, సభ్యత్వ నమోదు ప్రక్రియను కోల్‌ఇండియా తరహాలో చెక్‌ఆఫ్ విధానంలో నిర్వహించాలన్నారు. అప్పుడు మాత్రమే రాజకీయ జోక్యం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. కోల్‌ఇండియాలో అమలవుతున్న పలు కార్మికుల ప్రమోషన్లలో క్యాడర్ స్కీములు సింగరేణిలో అమలవ్వకపోవడం గుర్తింపు సంఘాల వైఫల్యమన్నారు.ఈ సమావేశంలో మోగిలిపాక రవి, ఉట్ల గణేష్, రాగూర్, చంద్రశేఖర్, ఎం. శ్రీనివాస్, శ్యామ్లల్, వడ్డీ కాసులు, భానోత్ రవి ఇనుపనూరి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**మండల అధ్యక్షులు మడివి నాగేంద్రబాబు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –**ఈనెల 9న జరిగే ఆదివాసి దినోత్సవ వేడుకల్లో మండల వ్యాప్తంగా ఉన్న ఆదివాసులు పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసి మండల అధ్యక్షులు మడివి నాగేంద్రబాబు దొర పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఆదివాసి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఆదివాసి దినోత్సవం రోజు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఉదయం 7 గంటలకు ఆదివాసి జెండాను ఎగరవేసి, 8 గంటలకు మండల కేంద్రంలో సంబరాలు అంబరాలంటే విధంగా జరగాలని కోరారు. ఆదివాసి దినోత్సవ వేడుకల్లో మండల వ్యాప్తంగా ఉన్న ఆదివాసులు పాల్గొని ఆదివాసి ఐక్యతను చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కుంజా వెంకటేశ్, సవలం కృష్ణ, కొండ్రు రత్నబాబు, సీనియర్ నాయకుడు చింతం నరసింహారావు, ఊకే రామకృష్ణ, సున్నం జయరాజు, మడివి రాజు, తాటి నాగరాజు, జవ్వాజి భద్రం, సున్నం మురళి, మడివి బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే కార్డెన్ సెర్చ్ – డీఎస్ పీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామనిఇల్లందు డీఎస్పీ చంద్ర భాను అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మూడ్ తండా, లచ్చతండా, సింగ్యాతండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్)ని నిర్వహించి మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు.బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పొద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. పోలీసులను ఫోన్ చేసాం, మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుందని ,వచ్చే ఫోన్లకు పోలీస్ శాఖ పరంగా సహాయం చేస్తామని తెలిపినా, అటువంటి వాటిని నమ్మవద్దని, మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు. కార్డెన్ అండ్ సెర్చ్ లో 43 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను పట్టుకున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించిన సరైన పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని, లేనియెడల ఈ వాహనాలను సీజ్ చేయబడుతుందని తెలిపారు. వాహనాలను కొందరు వ్యక్తులు దొంగతనంగా పట్టణాల నుంచి , వేరే రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ,అమాయకమైన ప్రజలకు అమ్ముకుంటున్నారని, లేక వాటిని కుదవ పెడుతున్నారన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని, సెకండ్ హ్యాండ్ వాహనాన్ని సరైన పత్రాలు ఉన్నాయా, లేవని క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని కొనుగోలు చేయాలని ,వారి వద్ద నుంచి కొన్నట్టుగా అగ్రిమెంట్ రాయించుకోవాలని, త్వరగా పేరు ట్రాన్స్ఫర్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి, ఇల్లందు సిఐ లు. బత్తుల. సత్యనారాయణ, తాటిపాముల సురేష్, బోడు, ఇల్లందు, కాచనపల్లి,ఆళ్లపల్లి. ఎస్ ఐ లు. పి. శ్రీకాంత్, సూర్య, నాగులమీరా, సోమేశ్వర్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం ఇస్తున్నది బిజెపి ప్రభుత్వమే..

**మండల అధ్యక్షులు జబ్బురు రమేష్..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది బిజెపి ప్రభుత్వమేనని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జబ్బురు రమేష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పిలుపుమేరకు మండలంలో మహా జన సంపర్క అభియాన్ భాగంగా బిజెపి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలతో ప్రచారం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో బిజెపి పార్టీని బలోపేతం చేస్తూ, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాల వెంకటరెడ్డి, జటంగి కృష్ణ, యన్నం శ్రీనివాస్, ఒగ్గు నాగేశ్వరావు,బోల్లోజ్ సతీష్, తదితరులు ఉన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీడీఓ తాళ్లూరి రవి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో తాళ్లూరి రవి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టా పొంది ప్రిన్సిపాల్ గా,రిజిస్టర్ గా,కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా,ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహర్నిశలు కృషి చేశారని ఎంపీడీవో రవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసీరామ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకి ముగ్గు



**శాసనసభ్యులు ఆదినారాయణ ఆధ్వర్యంలో లబ్ధిదారుకు ఇల్లు**

**లబ్ధిదారులకు రూపాయి లేకుండా ఇల్లు నిర్మిస్తాం**

**ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుబోసిన రఘువరన్ ఓవర్సీస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు.**

**చంద్రుగొండ, సూర్య(మేజర్ న్యూస్)–** సొంతంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని నిరుపేద కుటుంబాలకు రఘు శరన్ ఓవర్సీస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. బుధవారం మండలంలోని రావికంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోలేని నిరుపేద కుటుంబాలకు రఘు శరన్ ఓవర్సీస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ప్రతి ఇందిరమ్మ లబ్ధిదారుడికి ఒక్క రూపాయి లేకుండా ఇల్లు కట్టించి ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావికంపాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోగిన బోయిన కోటేశ్వరరావు,ఇస్లావత్ శ్రీరామ్,యాదవ సంఘం నాయకులు కుక్కల ముత్యాలరావు, ఇనుముల ముత్తయ్య, లబ్ధిదారులు మానుపాటి నందయ్య పాల్గొన్నారు.

# అయోధ్య మృతి పార్టీకి తీరని లోటు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** నీ స్వార్థ సేవకుడు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అని జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ బుధవారం తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య మణుగూరు నుండి హైదరాబాద్ వెళు తున్న క్రమంలో సూర్యపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. వారి మరణం పట్ల తీవ్ర దిబ్బ్రాంతిని వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ జోహార్లు తెలిపారు.ం

# బోడు గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** మండలంలోని బోడు గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించి, ర్యాలీ చేసినట్లు ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ కో కన్వీనర్. కల్తీ సత్యనారాయణ తెలిపారు. అనంతరం మాట్లాడారు. ఆదివాసులు అడవి తల్లి, ముద్దుబిడ్డలు, భారతదేశానికి మూలవాసులు, నీతికి నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యమన్నారు. ప్రాచీన చరిత్రకు సంస్కృతి, సాంప్రదాయాలకు నిడంబరతకు నిలువెత్తుటద్దమన్నారు. ఈ ఆదివాసులు 70 సంవత్సరాల ,స్వతంత్ర భారత వానిలో మా మానుగడ కోసం, అస్తృత్వం కోసం అల్లాడిపోతున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో 5 వేలు, తెగలకు చెందిన 40 కోట్ల జనాభా ఉందన్నారు.6700 ల భాషలను మాట్లాడుతున్నారు.మనదేశంలో 461 రకాల ఆదివాసి తెగలు 92 శాతం అటవీ ప్రాంతంలో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆదివాసి నాయకులు కుంజ సురేష్, రాంప్రసాద్, నాగయ్య, సంతోష్, సూరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 23, 24 తేదీలలో భద్రాచలంలో బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్

**ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటం రాజు...**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** సెప్టెంబర్ 23,24 తేదీల లో భద్రాచలం పట్టణంలో సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభ లు భద్రాచల%శీ% పట్టణం లో వర్తక సంఘం భవన్ నందు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు తెలిపారు. సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు మాట్లాడారు. నిర్మాణరంగ కార్మికులు పోరాడి సాధించుకున్న 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని నాయకులు పేర్కొన్నారు.సంక్షేమబోర్డులకు మంగళం పాడేందుకే కేంద్ర బిజేపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు.లేబర్ కోడ్ లలరద్దు కోసం జూలై 9 జరిగిన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం అయిందన్నారు. సంక్షేమ బోర్డులో నిధులు కార్మికుల కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమబోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలను పోరాటాల ద్వారా అడ్డుకున్నామన్నారు.ఉమ్మడిరాష్ట్రం నుండి భవన నిర్మాణ కార్మికుల పోరాటలకు భద్రాచలం పట్టణంపునాదిగా నిలిచిందన్నారు.నిర్మాణరంగం కార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలపైన,సంక్షేమ బోర్డు రక్షణ,సంక్షేమ బోర్డు ద్వారాకొత్తసంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తేజ రమేష్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి శ్రామిక మహిళ కన్వీనర్ జి,పద్మ ఫెడరేషన్



బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఉప్పు తల నరసింహారావు సిఐటియుజిల్లా నాయకులు నరసారెడ్డి గడ్డంస్వామి వెంకటరామారావు బత్తుల వెంకటేశ్వర్లు తాళ్లూరి కృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ ప్రముఖులు, కార్మిక నాయకులతో ఆహ్వానసంఘం ఏర్పాటు....**

ఆహ్వాన సంఘం చైర్మన్‌గా పాకాల దుర్గాప్రసాద్, ఐటీసీ కాంట్రక్టర్, వైస్ చైర్మన్‌గా జియస్ శంకర్ రావు భగనాన్ స్వీట్స్,గౌరవ అద్యక్షులుగా అనుగోజు నర్సింహా చారి అనుగోజు వుడ్ వర్కర్స్, అద్యక్షులుగా గుమ్మడి నాగరాజు తాపి మేస్త్రీ, తాపీమేస్త్రీల సంఘం నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యస్ కె జాకీర్ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిగా యర్రం శెట్టి వెంకటరామారావు,కోశాధికారిగా యం,బి నర్సారెడ్డి అర్గనైజింగ్ సెక్రెటరీగా బండారు శరత్ బాబు ఛీఫ్ ప్యాట్రన్స్ గా గుమ్మడి పుల్లయ్య,అమలాపురం శ్రీను, దీలీప్,ఎస్ కే బాషా, రామ(రామ ఎలక్టికల్స్)బిలిపెల్లి రంగా రెడ్డి,యశోద నగేష్ ఎ.జె.రమేష్ ప్యాట్రన్స్ గా రాజబాబు,లంకశ్రీను,లక్ష్మణస్వామి,గడ్డం స్వామి సహా ఉపాద్యకులు కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు 100మంది తో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని వాగోడు తండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జయశంకర్ జయంతిని ఘనంగా బుధవారం జరుపుకున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంకితమైన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఆయన చేసిన సేవలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను వివరించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు.ఈ కార్య



క్రమంలో ఉపాధ్యాయులు బాణోత్ లక్ష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు అయోధ్య మృతి దిగ్భ్రాంతికి గురి చేసింది

**రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి సూర్యాపేటలో రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఆవేదన వ్యక్తం చేశారు. గతవారం అశ్వారావుపేట లో జరిగిన సిపిఐ జిల్లా మహాసభలో మూడు గంటల సమయం ఆయనతో కలిసి గడిపిన సమయాన్ని గుర్తు చేసుకుంటూ నయీమ్ ఖురేషి కంట తడి పెట్టుకున్నారు. అయన ఆకస్మిక మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి మృతి చాలా బాధాకరమని సిపిఐ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొత్తగూడెం శేషగిరి భవన్లో వారి పార్థిదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళు లర్పించిన వారిలో అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎం.డి. షరీఫ్, జె ఐ హెచ్‌కు చెందిన ఎం. డి. తాజుద్దీన్ మైనర్టీ నాయకులు ఆబిద్ హుసేన్, ఏఐటీయుసి నాయకులు బాబీ జానీ ఖాన్, మొహమ్మద్ హమీద్ ఉన్నారు.

# ఆదివాసి హక్కులకై అందరం ఏకమై పోరాడుదాం

**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని ఆదివాసి జేఏసీ కమిటీ అధ్యక్షులు పాయం రమేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మండలపరిధిలోని పాతురు పలు గ్రామాలల్లో బుధవారం పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి,పడిగ సమ్మయ్య,టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు,కోపరైట్ డైరెక్టర్ సాంబశివరావు,ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

## నేడు ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలి

### ఐఎన్టియుసి అధినాయకత్వం పిలుపు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ డిమాండ్ చేసారు. బుధవారం ఏరియా వర్క్ షాప్‌లో జరిగిన సమావేశంలో ఉద్యోగులతో రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం గురువారం కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేయాల్సిందిగా ఉద్యోగులకు పిలుపునిచ్చారు.కార్మికు లు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, గత మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందనీ ఐఎన్టియుసి భావిస్తున్నదన్నారు. అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి బోర్డు నిర్వహించాలని, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్, ఈపి ఆప రేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతిం టి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, కార్మికుడి సంవ త్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నదని, అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరారు. సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడిందని, ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనమన్నారు. ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని, ఏరియాలో చాలా క్వాటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వాటర్లు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నం దున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలన్నారు.ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. 35% లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని,ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేరుల సమస్యను వెంటనే తీర్చాలన్నారు. వివిధ కార ణాల వలన ఉద్యోగాలను కోల్పోయిన డిస్మిస్డ్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని, విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నందున కార్మికు లు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నందు న లోక్ అదాలత్ ను ఏర్పాటు చేసి ఈ కేసులను ఒకేసారి పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృశ్య అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్స్, రెస్టు రూమ్లు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మెంగాని అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి,యాకుబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, రాజయ్య, అలీ బేగ్, చంద్రశేఖర్, జివిఎల్ శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, నరేష్ ,సమ్మయ్య, కిరణ్ కుమార్, అల్తాఫ్, కొప్పుల కుమార్, కాజా పాషా, సలగంటి శ్రీనివాస్, రాజారామ్, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కేటిపిఎస్ 5, 6 దశలలో ఆచార్య కొత్తపల్లి. జయశంకర్ 91 వ జయంతి ఉత్సవాలు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచలో కేటి పిఎస్ 5,6 దశల ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ బి శివ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య. కొత్తపల్లి. జయశంకర్ 91వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న శివ రామ్ రెడ్డి ప్రసంగిస్తూ ఆచార్య. కొత్తపల్లి. జయశంకర్ సాధారణ కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవిని అలంకరించిన గొప్ప ఆర్ధిక శాస్త్ర నిపుణులని కొనియాడారు.ఆనాడు తెలంగాణాను ఆంధ్రాలో విలీనం చేసిన నాటినుండి తెలంగాణ కు జరుగుచున్న అన్యాయాన్ని ముక్తఖంఠంగా ఖండిస్తూ.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొరకు అహర్నిశలు శ్రమించిన వ్యక్తి అని తెలిపారు. జయశంకర్ ముందుచూపు, సమయపాలన, కలుపుగోలు తనం కలిగిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అలాగే వారి జీవితాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని, కష్టపడి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగ స్వాములవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ లు టి . సత్యనారాయణ, పి. కృష్ణ డివై.సి సి.ఏ,పి . రామారావు, బి. మోక్షవీర్,అలాగే కార్యక్రమాన్ని నిర్వహించిన వెల్ఫేర్ ఆఫీసర్ భాగం. రాధా కృష్ణ,సీనియర్ ఇంజనీర్ల, కార్మిక సంఘాల ప్రతినిధులు అలాగే ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, ఆర్టిసన్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన గొప్ప ధీశాలి ప్రొఫెసర్ జయశంకర్

## తెలంగాణ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** స్వరాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన గొప్ప ధీశాలి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఉద్యమకారులు కొనియాడారు. తెలంగాణా జాతిపిత, తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలు పాల్వంచ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బుధవారం బుడగం నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటే ఆయన జీవిత లక్ష్యంగా ముందుకు సాగారని, తెలంగాణ అస్తిత్వం కోసం జీవితకాలం పని చేసారని గుర్తు చేసుకున్నారు. ఈయన మొట్టమొదట 1952 లోనే ప్రత్యేక తెలంగాణా కోసం పోరాటం చేసారని, నదిజలాల వాటాల పంపిణీలో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర రావాలని కోరుకున్నారన్నారు. జయశంకర్ గొప్ప విద్యావేత్తని, కాకతీయ విశ్వవిద్యాలయం నకు వైస్ ఛాన్సలర్‌గా విధులు నిర్వహించారని తెలిపారు. ఆయన ఆశయాలు సాధించినపుడే మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు. జయశంకర్ జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆయన జీవిత చరిత్రను, త్యాగాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేసారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రషీద్, బరగడి దేవదానం,నబీ సాహెబ్,రవూఫ్,శ్రీ పాద సత్యనారాయణ, శనగ వెంకటేశ్వర్లు, యస్.డీ.టీ హుస్సేన్,కుడికాల ఆంజనేయులు, గొడ్ల మోహన్ రావు, ఉబ్బన శ్రీను, వీరభద్రం, బాషా, బాబా, శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ

## కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ సర్కారుకు ధన్యవాదాలు

### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్





**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదేశానుసారం అంకంపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులను హక్కుదారులుగా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదనీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తూ,పేదల పక్షాన అండగా నిలబడుతూ,సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క పేదవాడికి చేరువ చేస్తూ, అర్హులైన లబ్ధిదారులపై ప్రత్యేక దృష్టి పెట్టీ, ప్రతీ ఒక్క పేదవాడికి సామాజిక న్యాయం చేస్తున్న రేవంత్ సర్కారుకు, మంత్రివర్యులకు, ఎమ్మెల్యే జారేకి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ పృధ్వీ స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు, సీనియర్ నాయకులు కాక వేంకటేశ్వరరావు, కాక ప్రసాద్, తాటి రాము, యువ నాయకులు కోండ్రు సాయి, నందిగాం గౌతం కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి పోరాట దిన జిల్లా సదస్సును జయప్రదం చేయండి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ ఆదివాసి పోరాట దినోత్సవ సభను ఈనెల 9న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్ లు తెలిపారు. బుధవారం పాల్వంచ మండలంలో మల్లారం చిరతన్ పాడు రెడ్డిగూడెం లక్ష్మీ దేవిపల్లి క్రాస్ రోడ్ గ్రామాలలో ప్రపంచ ఆదివాసి దినం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా మొక్కలు నాటుతూ అడవి ప్రాంతంలో బతికే అటువంటి గిరిజనులపై దమనకాండను కొనసాగిస్తున్నారని, 1/70,ఫిసా,2006 అటవీ హక్కుల చట్టం షెడ్యూల్ ఏరియాలో భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కుల్ని కాలరాస్తూ గిరిజనుల చేతుల్లోని భూములను లాక్కుంటున్నారని విమర్శించారు. అలాగే నేడు మధ్యభారతం లో ఆదివాసి గూడాల కింద ఉన్నటువంటి భూముల్లోని ఖనిజ సంపదను దోపిడీ చేయడానికి బడా కార్పొరేట్ కంపెనీలకు ఆ భూములను అప్పచెప్పడానికి అమాయక ఆదివాసి ప్రజలను హత్యగావిస్తున్నారని దీనిని పౌర సమాజమంతా ఖండించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గ్రామ సభలో అనుమతి లేకుండా అటవీ భూములను కార్పోరేట్ మైనింగ్ కంపెనీలకు టైగర్ జోన్లకు ఫార్మా కంపెనీలకు ఫీల్డ్ ఫైరింగ్ లకు కేటాయించొద్దని డిమాండ్ చేశారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజన ప్రజలపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆక్రమాలు తక్షణమే నిలిపివేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోపిఓడబ్ల్యు జిల్లా నాయకులు. వీరమల ఉమ,మలుగూరి సుగుణ ఐఎఫ్టియు జిల్లా నాయకువీరమల్ల మల్లయ్య. గణేష్. జోగయ్య సురేష్ రమేష్ వెంకన్న చుక్కారావు తదితరులు పాల్గొన్నారు.

## బుల్లోజి అయోధ్య మరణం పట్ల సంతాప వ్యక్తం చేసిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** - సూర్యాపేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బుల్లోజి అయోధ్య అకాల మరణానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటి సి పైడి వెంకటేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులకు సంతాప వ్యక్తం చేశారు. విలువలతో కూడిన రాజకీయానికి ఆయనే నిదర్శనమని మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన



అయోధ్య మరణం సన్నిహితులకు తీరని లోటని ఆయన అన్నారు.

## పడమట నరసాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఓమిని కార్ ను ఢీ కొట్టిన లారీ

### ప్రమాదంలో ఖమ్మం విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న చెన్నారావు మృతి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండలంలోని పడమటి నరసాపురం గ్రామం గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపం వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.రోడ్డు ప్రమాదంలో ఖమ్మం 3టౌన్ విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్ చెన్నారావు ప్రమాద ఘటనా స్థలంలోనే మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం వైపు నుండి ఖమ్మం వైపు వస్తున్న ఓమిని కారును తల్లాడ నుంచి కొత్తగూడెం వస్తున్న లారీ వేగంగా ఢీ కొట్టడంతో ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. ప్రమాదంలో చెన్నారావు కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదం జరిగిందన్న సమాచారం అందుకున్న జూలూరుపాడు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు.గాయపడిన వారందరినీ 108 వాహన సహాయంతో కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు.కొత్తగూడెంలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా కుటుంబంతో సహా ఒక శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం సంభవించిందని చెన్నారావు కుటుంబ సభ్యులు తెలిపారు. గాయపడిన వారి ఆరోగ్య పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## కొత్తగూడెం పాల్వంచ బస్టాండ్ మరమ్మత్తులు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** - జిల్లా కేంద్రమైన కొత్తగూడెం, పాల్వంచ బస్టాండ్ లు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం బస్టాండు శిధిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. జిల్లా కేంద్రం బస్ స్టాండ్ అభివృద్ధికి నోచుకోక ప్రయాణికులకు కూడా సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగూడెం బస్టాండ్ బిల్డింగు స్థానంలో కొత్త బిల్డింగు నిర్మించి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. వర్షాకాలం వస్తే బస్టాండు వరి పంట పొలాలను మరిపించే విధంగా నీళ్లు ఆగుతాయని అన్నారు. గతంలో ఇదే బస్టాండ్లో అభివృద్ధి చేయాలనే డిమాండ్ చేస్తూ నాట్లు వేసి సిపిఎం నిరసన తెలియజేసిందని గుర్తు చేశారు. జిల్లా కేంద్రం అయినప్పటి నుండి బస్టాండ్ కి ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ఆయన ఆరోపించారు. అలాగే పాల్వంచ బస్టాండ్ కూడా సౌకర్యాలు లేక వెలవెలబోతుందని అన్నారు. ప్రయాణికుల రద్దీ ఉన్నప్పటికీ అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం చెందుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి పాల్వంచ కొత్తగూడెం బస్టాండ్ అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రయాణికులకు అనుగుణంగా బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే బస్టాండ్లలో కనీస మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఇమామ్ మౌజన్‌ల వేతనాల పునరుద్ధరణకు గడువు పెంపు

### మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)**- రాష్ట్రంలోని మసీదులలో సేవలు అందిస్తున్న ఇమామ్, మౌజన్‌ల గౌరవ వేతనాలను పునరుద్ధరణ చేసేందుకు గడువు తేదీని జులై 31 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు పొడగించడం జరిగిందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. యాకూబ్ పాషా బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మసీదులలో సేవలందిస్తున్న ఇమాం, మౌజన్ లు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హైదరాబాద్ లోని హజ్ హౌస్ లో గల వక్ఫ్ బోర్డు కార్యాలయంలో లేదా జిల్లాలలోని కలెక్టరేట్ లలోని వక్ఫ్ కార్యాలయాలలో అందజేయాలన్నారు.



## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా జీవించారు

### మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి





**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్ )**- తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా ప్రొఫెసర్ జయశంకర్ జీవించారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీట్ షాప్ రమణ షేట్, సూరిబాబు, ఖాజా భక్ష్, పూర్ణచందర్, షణ్ముఖ సాయి, శ్రావణ్ కుమార్, ఉపేంద్ర, నాగరాజు, రాణమ్మ, వరలక్ష్మి, ఇందిరమ్మ, నిర్మల, భారతి, లక్ష్మి, సత్యవతి, నరసమ్మ, శాంతి, చిన్నారులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**- మండలపరిధిలోని లచ్చగూడెం గ్రామం ఊరు చివరలో గల మామిడి తోటలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో బోడు పోలీసులు బుధవారం దాడులు చేసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..విశ్వసనీయ సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి దాడులు చేయగా ఆ ప్రదేశంలో లచ్చగూడెం గ్రామానికి చెందిన చీమల ప్రసాద్, దొడ్డ రాజేష్ , కాలం భాను ప్రకాష్, దొడ్డ వసంతరావు, కిష్టారం గ్రామానికి చెందిన వేప హనుమంతరావులను పేక ఆడుతుండగా పట్టుకున్నారు. అక్కడి నుండి పాయం సత్యం, దొడ్డ ముక్తేష్, జబ్బ కళ్యాణ్ అనే వ్యక్తులు పారిపోయారని, దొరికిన వ్యక్తుల వద్ద నుంచి రూ.3200 నగదు, 5 సెల్ ఫోన్లు , 4 మోటర్ సైకిల్ ను సీజ్ చేసి, 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బోడు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



## సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలకు చర్యలు ప్రారంభం

### అవగాహన సదస్సులో జిఎం పర్సనల్ కవిత నాయుడు వెల్లడి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** - సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ కార్మికులకు సంస్థ సీ అండ్ ఎండి ఆదేశానుసారం ఈఎస్ఐ అమలకు తక్షణమే చర్యలు చేపట్టాలని, దీనిపై కాంట్రాక్టర్లు,అధికారులు, కార్మికులు అవగాహన చేసుకుని తక్షణమే సభ్యులుగా నమోదు చేసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ ఐఆర్ అండ్ పిఎం కవిత నాయుడు తెలిపారు. ఈ సంవత్సరం ఆగస్టు నెల నుండి డిసెంబర్ వరకు ఈఎస్ఐ వారు ప్రత్యేకంగా ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని సింగరేణిలో ఈఎస్ఐ లో నమోదు కార్యక్రమాన్ని తలపెట్టనున్నట్లు తెలిపారు. బుధవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో శ్రీమతి కవిత నాయుడు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ 1948 ఈఎస్ఐ ఆక్ట్ ప్రకారం రూ 21,వేలు లోపు వేతనం పొందుతున్న వారు దీనిలో అర్హులని తెలిపారు. సింగరేణిలో ఈఎస్ఐ ప్రారంభం సందర్భంగా ముందుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద కొత్తగూడెం కార్పొరేటు, కొత్తగూడెం ఏరియాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ జనరల్ మేనేజర్ డి వెంకటేశ్వరరావు,



ఏజీఎం పర్సనల్ అజయ్ కుమార్, ఈఎస్ఐ కి సంబంధించిన వరంగల్ హైదరాబాద్ రీజినల్ అధికారులు సాయి, కిరణ్ లు పాల్గొని ప్రసంగించారు. దీనివల్ల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల కు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు, ప్రమాద నష్టపరిహారం, హెల్త్ ఇన్సూరెన్స్ అనేక రకాల సంక్షేమ సౌకర్యాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేటు,కొత్తగూడెం ఏరియా,సత్తుపల్లి కీ సంబంధించిన కాంట్రాక్టర్స్, ఆల్ డిపార్ట్మెంట్స్ హెచ్ఓడి లు, యూనియన్ లీడర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అమలకు చర్యలు చేపట్టిన సింగరేణి అధికారులకు సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ



ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని , ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, డిసిఓ రుక్మిణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవాసమితి శిక్షణా కోర్సుల నిర్వహణపై సమీక్ష సమావేశము

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి సేవాసమితి కార్పొరేట్ వారి ఆధ్వర్యంలో సింగరేణి సేవా సేవా కొ-ఆర్డినేటర్స్ తో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించబోయే



కోర్సుల గురించి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను కార్పొరేట్ సేవా సమితి ద్వారా సింగరేణి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి ద్వారా శిక్షణ ఇచ్చే కోర్సుల వివరాలను గురించి చర్చించారు. ఆసక్తి గల నిరుద్యోగ మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్, మల్టీ మీడియా, జ్యూట్ బ్యాగ్, పేపర్ క్యారీ బ్యాగ్, ఫోటో షాప్ కోర్సుల ను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నేర్చుకున్న వృత్తులలో నైపుణ్యత అందుపుచ్చుకొని స్వయం ఉపాది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవ కొ-ఆర్డినేటర్స్ కే.మునీల, కె.సుజాత, ఎం.హిమ బిందు,బి. దీప, అరుణ, బి. మాధవి స్వర్ణ లత, కె. మీనాక్షి పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి

### కనీస వేతనం రూ 26 వేలు అమలు చేయాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్

### ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల మహాసభ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల మహాసభలో భూక్యా రమేష్ పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఏదైనా రోగం వస్తే ప్రభుత్వం ఆస్పత్రులలో వైద్యం కోసం వచ్చే ప్రజలకు అమ్మలాగా అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైనది కాదని ఆయన అన్నారు. వారు పని చేసే ఆసుపత్రుల్లో సరైనటువంటి సానిటైజేషన్ సామాన్లు అందుబాటులో ఉండటం లేదని, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయడం లేదని కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు . పెరిగిన నిత్యావసర ధరలను తట్టుకోలేని పరిస్థితిలో కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని, చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని ఎలా పోషిస్తారని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు



రూ 11 వేలు వేతనం ఇస్తున్నారని ఈ వేతనం రెండు నెలలకోసారి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల కార్మికులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విషయంలో ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఆసుపత్రు వస్తున్న రోగులకు వైద్య బృందానికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, జున్ను మాల నగేష్, ఆది, అనిల్, సుగుణ గంగ, హైమ, భాగ్య, సత్య , తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయములో కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొ? జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరెక్టర్(పి,పి) కే. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ





సంధర్భముగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ తొలి ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంత కర్త అయిన ప్రొ%××% కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ కార్యలయం లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. జయశంకర్ ఆర్థికశాస్త్రంలో పీహెచ్ డి పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా, రిజిస్ట్రార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారన్నారు. నీళ్ళు, నిధుల సిద్ధాంతముగా రూపొందించుకొని ప్రజలను చైతన్య పరచి జీవితాంతం వరకు తెలంగాణ ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. జయశంకర్ ప్రత్యేక తెలంగాణ కొరకు ఏవిధముగా శ్రమించారో అదే విధముగా ప్రతీ ఉద్యోగి సంస్థ అభివృద్ధి కొరకు స్వచందంగా పాటుపడాలని కోరారు. అనంతరం తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ముఖ్య అతిధులు, జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(డబ్ల్యూఎస్,ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, జిఎం(ఈ,ఎం) ఓసిపి డివిఎస్ సూర్యనారాయణ రాజు జిఎం(స్టోర్స్) పి.ఎలిషా, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు, జిఎం(ఆర్,డి) ఎం.కనకయ్య, జిఎం(పర్చేస్) బి.శ్రీనివాస రావు, జిఎం(టెక్నికల్ సర్వీస్) పి.మురళీ కృష్ణ, జిఎం(బిడి) వి.రాందాసు, జిఎం(హెచ్ఆర్డి) టి.వెంకట రామి రెడ్డి, జిఎం(ఐ,పిఎం) ఎం.శ్రీహరి, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# ఆయన బతకంతా "తెలంగాణకే"

### రుద్రంపూర్‌లో ఘనంగా జయశంకర్

### 91వ జయంతి వేడుకలు

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) :** తెలంగాణ స్వరాష్ట్ర కలల జెండాను.. భవిష్యత్ అజెండాను వదలలేదు. తెలంగాణే శ్వాసగా.. తెలంగాణే ధ్యాసగా.. తెలంగాణ లక్ష్యంగా బతికారు ఆయన బ్రతుకంతా తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగం చేశాదని ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంకు బాపన అనుదీప్ అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ సార్ 91వ జయంతి కార్యక్రమాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏరియా రుద్రంపూర్ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణంలో ఉన్న జయశంకర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.....ఉద్యమకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా.. ఎన్ని ఆటు పోట్లు ఎదురొచ్చినా.. ఎన్నెన్నో కుట్రల కత్తులు దూసినా..వెన్ను చూపలేదు. వెనకడుగు వేయలేదు.ఒంటరైనా తన గళం విప్పారు. ఎలుగెత్తిన నినాదం ఆపలేదు. . కోట్లాది సకల జనుల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. సాకారం అయ్యేదాకా బతికించారు.. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి



జయశంకర్ సార్. స్వరాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిది. తన జీవితం అంకితం చేసిన పోరాట యోధుడు. ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా ప్రజలను ముందుకు నడిపారు. తెలంగాణ రాష్ట్ర కళ సహకారంలో ఆయన పాత్ర మరువలేనిది మర్చిపోలేని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు గూడెల్లి యాకయ్య, బావు సతీష్, మొహమ్మద్ మునవర్, గూడెల్లి ముఖేష్, మాచర్ల ప్రదీప్, మంద జయరాజు,ఎన్. డి. రవితేజ, పవన్, సిపిఐ పార్టీ రుద్రంపూర్ పార్టీ సెక్రెటరీ తోటరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ ఉమర్, నిమ్మల సాగర్, మొహమ్మద్ అజీజ్ ఖాన్, జయం ఆఫీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ఇజ్రాయిల్ ఉత్పత్తులను బహిష్కరిద్దాం..

**-పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానవీయ దాడులను వెంటనే ఆపివేయాలి..,-భారత రాయబారిని తక్షణమే వెనక్కి తీసుకురావాలి.., -రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి పిలుపు..**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



భారతదేశంలో ఇజ్రాయిల్ ఉత్పత్తులను బహిష్కరిద్దామని పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానవీయ దాడులను వెంటనే ఆపివేయాలని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి డిమాండ్ చేశారు.. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఆర్.వి .వి. సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇజ్రాయిల్ లో భారత రాయబారిని తక్షణమే వెనక్కి తీసుకురావాలని, అదేవిధంగా ఇజ్రాయిల్ రాయబారి కూడా ఇక్కడినుంచి పంపించి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ ఉత్పత్తులను భారతదేశంలో దిగుమతి చేసుకోరాదని ఆయన అన్నారు.. భారతదేశము ఇజ్రాయిల్ నుండి ఆయుధాలను కొనుగోలు చేయరాదని, భారత ఆహార ఉత్పత్తులను ఇజ్రాయిల్ కు ఎగుమతి చేయరాదనీ కోరారు.. పశ్చిమాసియా ప్రాంతంలోని పాలస్తీనా పైన గత కొన్ని సంవత్సరాల నుండి యుద్ధం చేస్తూవేల మంది ప్రజల ప్రాణాలను బలిగొంటున్నదన్నారు...కనీస యుద్ధ నియమ నిబంధనలను పాటించకుండా విచక్షణా రహితంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దేశం బాంబుల వర్షం కురిపిస్తున్నదనిలి ఇది సరికాదని ఆయన అన్నారు.గాజా ప్రాంతం పైన దుర్మార్గమైన పద్ధతుల్లో ఇజ్రాయిల్ యుద్ధం చేస్తున్నదని, యుద్ధం చేయడమే సరికాదని అన్నారు..గాజాలోని పాఠశాలల పైన, హాస్పిటల్స్ పైన పౌర సముదాయాల పైన, ప్రజలకు ఆహారాన్ని అందించే రేషన్ షాపుల పైన ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో చేస్తున్న దాడులను తమ ఆర్ పి వి సంస్థ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఈ దాడుల్లో వేలమంది పాలస్తీనా పౌరులు, పసిపిల్లలు, మహిళలు వృద్ధులు చనిపోతున్నా కూడా ఇజ్రాయిల్ కు కనికరం లేక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే ఇజ్రాయిల్ యుద్ధం వలన సుమారు 90,000 మంది పాలస్తీనా పౌరులు చనిపోయినట్లు అంతర్జాతీయ సంస్థలు. ప్రకటించాయన్నారు. ఇందులో సుమారు 20వేల మంది పసిపిల్లలు ఉండడం బాధాకర మన్నారు...అమెరికా అండదండలతో మొత్తం గాజా ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని ఇజ్రాయిల్ కుయుక్తులు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. గాజా నుంచి పాలస్తీనా ప్రజలందరూ కూడా వెళ్లిపోవాలంటూ చేస్తున్న ఆజ్ఞల పట్ల RPV ఖండిస్తుందన్నారు. గాజా ప్రజలకు బయటి ప్రాంతాల నుండి అందుతున్న సహాయ సహకారాలను ఇజ్రాయిల్ దుర్మార్గంగా అడ్డుకుంటున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మంచినీరు, పాలు,ఇతర ఆహార పదార్థాలను గాజాలోనికి రాకుండా నియంత్రిస్తున్న ఇజ్రాయిల్ తీరు పట్ల తమ సంస్థ RPV ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. గాజా ప్రజలు కనీసం తాగడానికి నీరు కూడా లేకపోవడతో దాహంతో చనిపోయేలా ఉన్న దుస్థితి కడు దయనీయమన్నారు.పసి పిల్లలకు పాలు, ఆహార పదార్థాలు అందక ఆకలితో అలమటిస్తూ..ఆస్తిపంజరాలుగా మారిపోతున్న తీరు కన్నీరు పెట్టిస్తుందన్నారు.గత రెండు సంవత్సరాల నుండి ఇజ్రాయిల్ ఇంత దుర్మార్గంగా అమానవీయ పద్ధతుల్లో పాలస్తీనా అలాగే గాజా ప్రాంతాలపైన దాడులకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు..ఈ అమానవీయ యుద్ధాన్ని ప్రపంచంలో మానవత్వం ఉన్న ప్రతిఒక్కరూ నిరసించాలని ఆయన విజ్ఞప్తి.చేశారు.ఈ సమావేశంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ జహంగీర్, నేలకొండపల్లి మండల ఇంచార్జ్ సుభాని, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# బిఆర్ యస్ పార్టీ భవన్ లో ఘణంగా ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి వేడుకలు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**



తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి జయంతి సందర్భంగా MLC, ఖమ్మం జిల్లా BRS పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాలతో ఖమ్మం జిల్లా BRS పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో ఘనంగా జయశంకర్ గారి జయంతి వేడుకలు..ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి వేడుకల్లో భాగంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, బానోతు చంద్రావతి మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు...మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ: తెలంగాణ కోసం అనునిత్యం పాటుపడ్డ ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలను సహకారం చేసుకునేందుకు.. %BRS% పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిత్యం తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. నాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి ప్రతి ఆలోచనను ఆచరణలో అమలు చేసేందుకు వారు కలలు కన్నా ప్రతి కలను సహకారం చేసేందుకు అనునిత్యం తప్పించిన కేసీఆర్ గారి ఆలోచన దృకృథాన్ని ప్రతి తెలంగాణ బిడ్డ గమనించారని గుర్తు చేశారు. అధినేత కేసీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ కోసం ఎంతటి పోరాటమైనా పునుకునే శక్తిని ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి ఆశయాలే పూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు.జిల్లా పార్టీ కార్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించిన వారిలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, బిచ్చాల తీర్మారావు, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, జిల్లా మహిళా నాయకురాలు భారతి, కొల్లు పద్మ, నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, చిత్తారు సింహాద్రి, లింగనబోయిన సతీష్, రసూల్, సద్దాం షేక్, మాటేటి కిరణ్, షారుక్, జడల వెంకటేష్వర్లు, చీకటి రాంబాబు, వాసు, ఎండీ అసిఫ్ అహ్మద్, సయ్యద్ బురాన్, వంశీ, గోపి, పోలెపొంగు వెంకట్, ఆరెంపుల వీరభద్రం, నారమళ్ళ వెంకన్న, షకీన, మాధవి, శైలజ, ఉస్మాన్, రాజేష్, రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్... అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.